Sharp News
తెలుగు జాతీయ
దినపత్రికలో ప్రకటనల
కోసం సంప్రదించండి
V.V. Sharma,
Editor - Mob No:
8466099201

శుక్రవారం, ఏప్రిల్ 11, 2025 వెల: 5 రూ/.
సంపుటి: 12 సంచిక: 124, పేజీలు - 08

# షార్ప్ న్యూస్
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : వూటుకూరు వేంకటేశ్వర శర్మ

విలేకరులు కావలెను
(Part Time/Full Time)
రెండు తెలుగు రాష్ట్రాల్లోని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలకు విలేకరులు కావలెను
అర్హతలు : తెలుగులో రాయడం రావాలి. సమాజం మీద అవగాహన ఉండాలి.
Send your Resumes to : Whats app No: 8985483063 (Don't call)
mail id :sharpnews2012@gmail.com

CIRCULATED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISAKHAPATNAM, NELLORE



# బాబు, వైఎస్‌లాగే నాకూ ఓ బ్రాండ్

▶ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభం ▶ యంగ్ ఇండియా తన బ్రాండ్ అన్న సీఎం రేవంత్
▶ యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి లక్ష్యం

యంగ్ ఇండియా తన బ్రాండ్ అని ప్రకటించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో 50 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన లియంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లి ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడారు. "ఎన్టీఆర్ అంటే రెండు రూపాయల బియ్యం, వైఎస్సార్ అంటే ఆరోగ్యశ్రీ, చంద్రబాబు అంటే ఐటీ అభివృద్ధి గుర్తుకు వస్తే... రేవంత్ రెడ్డి అంటే యంగ్ ఇండియా గుర్తుండాలి" అన్నారు.




**(హైదరాబాద్, షార్ప్ న్యూస్)** ఈ పోలీస్ స్కూల్‌ను యూనిఫాం సర్వీసుల సిబ్బంది పిల్లలకు అంకితం చేశారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎక్సైజ్, SPF, జైళ్ల శాఖల్లో పని చేస్తున్నవారి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ఈ స్కూల్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. మొదటి విడతగా 5వ తరగతి నుంచి 8వ తరగతులు ప్రారంభించనున్నారు. విద్యతో పాటు క్రీడా రంగంలోనూ అభివృద్ధికి కావల్సిన వసతులు కల్పించారు. "భవిష్యత్తులో తెలంగాణ యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే స్థాయికి రావాలి. అదే యంగ్ ఇండియా లక్ష్యం. సైనిక్ స్కూల్, ఆర్మీ స్కూల్‌లకు దీటుగా ఈ పోలీస్ స్కూల్ ఉండాలి. విద్యార్థులు లీడర్లుగా ఎదగాలి" అని ఆకాంక్షించారు సీఎం రేవంత్ రెడ్డి.

### యంగ్ ఇండియా స్కూల్స్ తో దీర్ఘకాలిక దృష్టి

ఇది కేవలం ఓ స్కూల్ ప్రారంభం మాత్రమే కాదు, రాష్ట్రంలో విద్యా రంగానికి ఒక పెద్ద పునాది అంటోంది ప్రభుత్వం. ఇప్పటికే సీఎం రేవంత్, మంత్రులు 28 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శంకుస్థాపన చేశారు. వాటిల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తాయి.

2లో..



## జగన్ మంచి ఫైటర్

2లో..



## బీఆర్ఎస్ నేత షకీల్ అరెస్ట్

2లో..




## దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుంది బీఆర్ఎస్ తీరు

- రఘునందన్ రావు విమర్శలు

2లో..



## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి: నారా లోకేశ్

2లో..



## హైదరాబాద్‌లో భారీ వర్షం

2లో..

# రామగుండానికి.. గండం

- పొంచి ఉన్న భూకంపం - అప్రమత్తం చేస్తున్న ఈపిక్



**హైదరాబాద్** తెలంగాణ ప్రాంతంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని ఒక ప్రకటన ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఎర్త్‌క్వేక్ రీసెర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ తమ అధ్యయనాల ఆధారంగా రామగుండం పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. అది కూడా ఏప్రిల్ 10 నుంచి ఏప్రిల్ 17 మధ్యలో ఏ రోజైనా రావచ్చొని పేర్కొన్నారు. ఈ భూకంపం ప్రభావం హైదరాబాద్, వరంగల్, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి వరకు వ్యాపించే

2లో..

## పెట్టుబడుల సాధన ఫలితాలు
# క్షేత్రస్థాయిలో కనిపించాలి

- అధికారులతో సీఎం చంద్రబాబు



**అమరావతి** ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూ కేటాయింపుల ప్రతిపాదనకు స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుపై భేటీలో చర్చించారు. ఒప్పందం చేసుకున్న ఇండ్రస్టీస్ ఉత్పత్తిని మొదలు పెడితేనే లక్ష్యాన్ని చేరుకున్నట్లని చంద్రబాబు పేర్కొన్నారు. అదేవిధంగా పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలన్నారు. ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. కొత్తగా రూ.31,167 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. వీటి వల్ల 32,633 ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 5 సమావేశాలు మాత్రమే నిర్వహించారన్నారు. కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 భేటీలు జరిపినట్లు తెలిపారు. మరోవైపు ఎస్ఐపీబీ ఆమోదించిన అంశాలపై ఈ నెల 16న జరిగే కేబినెట్ భేటీలో చర్చించనున్నారు.

2లో..

## భారత్కు చేరుకున్న తహవూర్ రాణా

2లో..




## రేవంత్ రెడ్డిని 7యేళ్ళు
# జైలుకి పంపాలి

## - హరీశ్ డిమాండ్

- కంచె గచ్చిబౌలి చెట్ల నరికివేతపై ఆగ్రహం
- సెంట్రల్ కమిటీకి బీఆర్ఎస్ నివేదిక
- 3 జింకలు మృతి, వన్యప్రాణులకు నివాసం కరువు



**(హైదరాబాద్, షార్ప్ న్యూస్ )** హైదరాబాద్ నగరం నడిబొడ్డున పెద్ద ఎత్తున పర్యావరణ విధ్వంసం జరుగుతోంది. ఇది కేవలం చెట్లు నరకడం కాదు %-% చట్టాల ఉల్లంఘన, ప్రకృతిని చంపే చర్య, ప్రభుత్వ బాధ్యతారాహిత్యం అని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కంచె గచ్చిబౌలి ప్రాంతంలో పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ, అన్ని నిబంధనలను ఉల్లంఘించిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. మాజీ మంత్రి

2లో..

## ప్రతి చర్య తప్పదు, ఇక ప్రజల్లోనే ఉంటా

*- జగన్ కీలక ప్రకటన*



మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయటం లేదని ధ్వజ మెత్తారు. పోరుబాటకు సిద్ధం కావాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ప్రజలకు మద్దతుగా కేడర్ తో మమేకం అవుతూ పోరాటాలు చేయాలని సూచించారు. గోడకు కొట్టిన బంతిలా కూటమి పాలన లో నేటి చర్యలను ప్రతిచర్యలు

2లో..



# జర్నలిస్టుల సమస్యలపై...! టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం...!!



సత్తుపల్లి (షార్ప్ న్యూస్ బ్యూరో): జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ నిఖార్సైన పోరాటం చేస్తోందని ఆ సంఘ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బట్టిపాటి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్ తెలిపారు. సత్తుపల్లిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాలులో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చీనేని బాలకృష్ణ అధ్యక్షతన గురువారం జరిగిన జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందనడానికి ఇటీవల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలే నిదర్శనమన్నారు. జర్నలిస్టులకు రేషన్ కార్డులు ఇప్పించడం, రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత కల్పించేలా కృషి చేశామన్నారు. రైల్వే పాసుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ విన్నపాన్ని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ద్వారా రైల్వేమంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్టు చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డులు అన్ని హాస్పిటల్స్ లో చెల్లుబాటు అయ్యేలా కృషి చేస్తున్నామనీ, జిల్లా, మండలాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం కాళ్లరిగేలా మంత్రులు, అధికారులను కలవడం లాంటి కార్యక్రమాలను ఇటీవల కాలంలోనే టీడబ్ల్యూజేఎఫ్ విజయవంతంగా నిర్వహించిందని సంఘం నేతలు తెలిపారు.

సంఘ జిల్లా నాయకులు బాల కృష్ణ, రవికిరణ్, మాధవరావు, సంజీవరావు, అయ్యప్ప జర్నలిస్టుల సమస్యలపై ప్రసంగించారు. టీడబ్ల్యూజేఎఫ్ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల జర్నలిస్టుల నుంచి భారీ స్పందన వచ్చింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇటీవల సంఘం నిర్వహించిన కార్యక్రమాలే ఇందుకు కారణమైంది. మరో రెండు యూనియన్లకు చెందిన కొందరు జర్నలిస్టులు రాజీనామాలు చేసి టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు.

# రేవంత్ రెడ్డిని 7యేళ్ళు జైలుకి పంపాలి






హరీశ్ రావు ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం, తాజ్ కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదికను సమర్పించింది. 11 పేజీల రిప్రెజెంటేషన్ తో పాటు దాదాపు 200 పేజీల డాక్యుమెంట్లను సమర్పించారు. "పండుగల సమయంలోనే సెలవుల్లో అడవుల విధ్వంసం జరిగింది. జంతువులను మట్టుబెట్టారు. మూడు జింకలు చనిపోయాయి. వన్యప్రాణుల గూడు చెదిరిపోయింది. ప్రభుత్వం చెట్లను కిరాతకంగా నరికి వేసింది. ఇది చెట్ల కటింగ్ కాదీ, ఇది ప్రకృతి హత్య," అని మండిపడ్డారు హరీశ్ రావు.

### రైతుకే నిబంధనలు - ప్రభుత్వానికి లేవా ?

ఓ పేద రైతు తన పొలంలో చెట్టు కొట్టాలంటే, వాల్టా చట్టం ప్రకారం అనుమతి తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో రూ.50, పట్టణాల్లో రూ.100 చలాన్లు, తరువాత రూ.450 డిపాజిట్ చేసి, చెట్టు బదులుగా రెండు మొక్కలు నాటే నిబంధనతోనే చెట్టు నరికేందుకు అనుమతి ఇస్తారు.రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వేలల్లో చెట్లు నరికినా ఒక్క దరఖాస్తు కూడా అటవీ శాఖకు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు హరీశ్. పోలీసులను కాపలా పెట్టి 50 బుల్డోజర్లతో చెట్లను రాత్రింబవళ్ళు నరికేశారు.

### జింకల మరణంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

ఈ విధ్వంసంలో మూడు జింకలు చనిపోయాయి. బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ఓ జింకను చంపాడని జైలుకు పంపారు. ఇప్పుడు మూడు జింకలు చనిపోతే, ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? వన్యప్రాణి రక్షణ చట్టం ప్రకారం గరిష్టంగా ఏడేళ్ళ జైలు శిక్ష పడుతుందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ చర్యలపై నిరసన తెలిపిన హెచ్‌సీయూ విద్యార్థులను జైలుకు పంపించారు. పది రోజులుగా జైల్లోనే ఉన్న విద్యార్థుల బాధ్యత ఎవరిది? హోం మంత్రి కూడా అయిన సీఎం రేవంత్ రెడ్డి దీనికి సమాధానం చెప్పాలి.

### 10 వేల కోట్లు అప్పు తీసుకున్నారుః

కంచె గచ్చిబౌలీ భూములను 22.10.2024న తాకట్టు పెట్టిన ప్రభుత్వం రూ.10,000 కోట్ల అప్పు తీసుకుంది. ఆ అప్పు తీసుకోడానికి బ్రోకర్‌కు రూ.169 కోట్లు ఫీజు కట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘనకార్యం ఏంటంటే... అప్పు ఇప్పించడానికి బ్రోకర్లను పెట్టుకోవాల్సి వచ్చింది. అంతేకాదు... ఇది మా భూమి అంటూ TGIIC బోర్డులు పెట్టడమంటే సుప్రీంకోర్టు తీర్పులను ధిక్కరించడం కాదా అని హరీశ్ రావు ప్రశ్నించారు.

కంచె గచ్చిబౌలి భూముల్లో జరిగిన విధ్వంసం వెనుక కుట్ర ఉందని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ భూములు హెచ్‌సీయూకే చెందాలని కోరుతూ సెంట్రల్ కమిటీకి విన్నవించారు. సుబాబుల్ చెట్లు మాత్రమే కట్ చేశామన్న అటవీ అధికారుల మాటలు అబద్ధమని, ఆ చెట్లలో ఔషధ మొక్కలు, సుగంధ వృక్షాలు ఉన్నాయని హరీశ్ రావు తెలిపారు. ఈ భూముల్లో చెరువు ఉండటంతో అక్కడికి వచ్చే వన్యప్రాణుల కోసం ఇది జీవావరణ క్షేత్రంగా ఉందనీ, అయినా ప్రభుత్వం జీవ విధ్వంసం చేసిందని పిటిషన్ లో ఆరోపించారు.

# బాబు, వైఎస్‌లాగే నాకూ ఓ బ్రాండ్



ఈ పాఠశాలల్లో విద్యతో పాటు నైపుణ్య శిక్షణ, వ్యక్తిత్వ వికాసం, దేశభక్తి, సామాజిక బాధ్యతలు కూడా బోధిస్తారు. ఈ స్కూల్‌లో 15 శాతం స్థానిక విద్యార్థులకు సీట్లు కేటాయించడం ద్వారా సమాజంలో సమగ్రతను పెంపొందించే దిశగా ప్రభుత్వం అడుగు వేసింది. అంతేకాక, కార్పొరేట్ సంస్థల నుంచి సీఎస్ఆర్ నిధులను సేకరించాలని పోలీస్ శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

### విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడిన సీఎం

పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవం తర్వాత సీఎం రేవంత్ రెడ్డి క్లాస్ రూమ్స్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. తర్వాత గ్రౌండ్ లో వాళ్ళతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రామగుండానికి.. గండం

అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ ప్రకటన తెలంగాణ వ్యాప్తంగా ప్రజల్లో ఒక రకమైన భయాన్ని సృష్టిస్తోంది. అయితే ఈ భూకంప సూచనలను అధికారిక ప్రభుత్వ వర్గాలు కానీ గుర్తింపు పొందిన శాస్త్రీయ సంస్థలు కానీ ధృవీకరించలేదు. భూకంపాలను కచ్చితంగా ముందుగా అంచనా వేయడం ప్రస్తుత శాస్త్రీయ పరిజ్ఞానంతో సాధ్యం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి ఊహాజనిత సూచనలు చాలా సందర్భాలలో వాస్తవానికి దూరంగా ఉంటాయని వారు చెబుతున్నారు. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు భూకంప జోన్ల ప్రకారం చూసుకుంటే జోన్ 2 అండ్ 3లో ఉన్నాయి. ఈ జోన్లలో భూకంపాలు వచ్చే ప్రమాదం చాలా తక్కువ. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని స్వల్ప భూకంపాలు సంభవించినప్పటికీ వాటి వల్ల ఎలాంటి తీవ్రమైన నష్టం జరగలేదు. రామగుండం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో పెద్ద భూకంపం వచ్చే అవకాశం గురించి అనధికారిక సమాచారం వ్యాప్తి చెందుతున్నప్పటికీ భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిదేనని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేని సమాచారంపై అనవసరమైన భయాందోళనలకు గురికావద్దని కేంద్ర భారత వాతావరణ శాఖ (ఐఎండీ)కి చెందిన అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాల గత చరిత్రను పరిశీలిస్తే ఇక్కడ భారీ భూకంపాలు సంభవించిన దాఖలాలు చాలా తక్కువగా ఉన్నాయి. కొన్ని అరుదైన సందర్భాలలో సంభవించిన స్వల్ప భూకంపాలు ప్రజలను కొంత భయానికి గురిచేశాయి. 1969లో ప్రకాశం జిల్లాలోని ఒంగోలు ప్రాంతంలో 5.1 తీవ్రతతో ఒక భూకంపం సంభవించింది. ఆ సమయంలో అది రాష్ట్రంలో కొంత ప్రకంపనలు సృష్టించింది. ఆ తరువాత 1998లో తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో 4.5 తీవ్రతతో భూమి కంపించింది. హైదరాబాద్ నగరంలో కూడా 1984, 1999, 2013 సంవత్సరాల్లో చిన్నపాటి భూకంపాలు సంభవించాయి. అయితే వాటి వల్ల ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదు. కేవలం ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అలాగే శ్రీశైలం డ్యామ్ పరిసర ప్రాంతాల్లో కొన్నిసార్లు భూమి కంపించినట్లు రికార్డులు ఉన్నాయి. భూకంపాల రాకను కచ్చితంగా అంచనా వేయడం ఇప్పటికీ శాస్త్రీయంగా సాధ్యం కాదు కాబట్టి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ఎల్లప్పుడూ మంచిది.

# దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి

## 100 పడకల ఆసుపత్రి: నారా లోకేశ్

మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు.

### దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం

ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

### 1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం

చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్తులో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేశ్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

### యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేశ్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేశ్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

# ప్రతి చర్య తప్పదు, ఇక ప్రజల్లోనే ఉంటా

ఉంటాయని తేల్చి చెప్పారు. జగన్ 2.0 ఖాయమని ఖచితంగా మార్పు ఉంటుందని స్పష్టం చేసారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ కర్నూలు జిల్లా పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన పేరుతో ఇష్టాను సారం వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించే వారు ఉండ కూడదని భయానక వాతావరణం క్రియేట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. చర్యకు ప్రతి చర్య ఉంటుందని జగన్ తేల్చి చెప్పారు. సంఖ్యా బలం లేకపోయినా అన్ని పదవులు తమకే కావాలని చంద్రబాబు కుయుక్తులు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నామనే ధీమాతో వైసీపీ కేడర్ పైన కేసులతో బెదిరింపులుకు దిగారని కేడర్ తెగించి పార్టీ అభ్యర్థులను గెలిపించిందని జగన్ పేర్కొన్నారు. వైసీపీ కేడర్ ను చంద్రబాబు ఏం చేయలేరని జగన్ చెప్పుకొచ్చారు.

# భారత్కు చేరుకున్న తహవూర్ రాణా

### - ఎన్ఐఏ కస్టోడియల్ రిమాండ్లో

**న్యూఢిల్లీ** ముంబై దాడుల కేసులో కీలక కుట్రదారుడైన తహవూర్ హుస్సేన్ రాణాను అమెరికా నుండి విజయవంతంగా భారతదేశానికి తీసుకొచ్చారు. పాకిస్తాన్ సంతతికి చెందిన 64 ఏళ్ల కెనడియన్ జాతీయుడు గురువారం సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకు వచ్చారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), యూఎస్ స్కై మార్షల్స్ సీనియర్ అధికారులు ఆయన రక్షణ చూస్తున్నారు. ఢిల్లీలోని పాలం ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ్ అయిన వెంటనే 2008 ఉగ్రవాద దాడులకు సంబంధించి రాణాను ఎన్ఐఏ అధికారికంగా అరెస్టు చేసింది. గోధుమ రంగు దుస్తులు ధరించి, తెల్లటి గడ్డం ధరించి, ఎన్ఐఏ సిబ్బంది పక్కన ఉన్న రాణా మొదటి అధికారిక ఛాయాచిత్రాన్ని కూడా ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అంతకు ముందు ఎన్ఐఏ తహవ్వూర్ రాణాను తీసుకు వచ్చిన తర్వాత కీలక ప్రకటన చేసింది. 2008 ముంబై ఉగ్రవాద దాడుల బాధితులకు న్యాయం అందించే దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా ఏజెన్సీ పేర్కొంది. తహవూర్ రాణాను తీసుకు రావడానికి జరిగిన ప్రయత్నాలు నిరంతరం జరిగాయని తెలిపారు. భారత-అమెరికా అప్పగింత ఒప్పందం ప్రకారం ప్రారంభించిన చర్యల ప్రకారం రాణాను అమెరికాలో జ్యుడీషియల్ కస్టడీలో ఉంచారని రాణా ఈ చర్యను ఆపడానికి అన్ని చట్టపరమైన మార్గాలను వినియోగించుకున్నారని ఎన్ఐఏ తెలిపింది. అమెరికా సుప్రీంకోర్టులో కూడా ఎదురు దెబ్బలు తగిలిన తర్వాత భారత్ కు అప్పగించారని తెలిపారు.అమెరికాలో ఉగ్రవాది తహవూర్ రాణా తొమ్మిదవ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్‌లో అనేక వ్యాజ్యాలు దాఖలు చేశాడు. అన్నింటినీ తిరస్కరించారు. తరువాత అమెరికా సుప్రీంకోర్టులో రిట్ ఆఫ్ సర్టియోరారీ పిటిషన్, రెండు హెబియస్ పిటిషన్లు, అత్యవసర దరఖాస్తును దాఖలు చేశాడు, వాటిని కూడా తిరస్కరించారని ఎన్ఐఏ తెలిపింది. అమెరికా డీఓజె, యూఎస్ స్కై మార్షల్ సాయంతో ఎన్ఐఏ మొత్తం అప్పగింత ప్రక్రియ పూర్తి చేసింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ,యు హోం మంత్రిత్వ శాఖ అమెరికాలోని ఇతర సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని విజయవంతంగా ఉగ్రవాది రాణాను తీసుకు వచ్చేందుకు కృషి చేశాయని ఎన్ఐఏ తెలిపింది.2008లో ముంబైలో విధ్వంసకర ఉగ్రవాద దాడులను నిర్వహించడానికి తహవూర్ హుస్సేన్ రాణా డేవిడ్ కోల్మన్ హెడ్లీ అలియాస్ దావూద్ గిలానీ, ఉగ్రవాద గ్రూపుల కార్యకర్తలతో కలిసి లష్కరే తోయిబా, హర్కత్-ఉల్-జిహాదీ ఇస్లామి (హుజీ) పాకిస్తాన్‌కు చెందిన ఇతర సహ-కుట్రదారులతో కలిసి కుట్ర పన్నాడని ఎన్ఐఏ తెలిపింది. ముంబై ఉగ్ర ఈ కుట్రలో రాణా కీలక పాత్ర పోషించినట్లు ఎన్ఐఏ స్పష్టం చేసింది.

# జగన్ మంచి ఫైటర్

### - ఎమ్మెల్సీ కవిత ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తాజాగా ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశ రాజకీయాలు, ప్రస్తుతం గులాబీ పార్టీ ఎదుర్కొంటున్న సవాళ్లు, అటు ఏపీ రాజకీయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఏపీలో జగన్ మంచి పోరాటం చేస్తున్నారని, ప్రతిపక్ష నాయకుడికి ఉండాల్సిన లక్షణాలన్నీ ఆయనలో ఉన్నాయన్నారు. జగన్ అంటే తనకు ఎంతో ఇష్టమన్న కవిత, ఆయన మంచి ఫైటర్ అని కితాబిచ్చారు. జగన్మోహన్ రెడ్డి 2.0 తనకు బాగా నచ్చుతుందన్నారు. జగన్ తన రాజకీయ జీవితంలో ఎన్నో కష్టాలు పడ్డారని, ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా మంచిగా ఫైట్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆయన దురదృష్టవశాత్తూ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఏపీలో వైసీపీతో మినహా అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. పవన్ నిజానికి సీరియస్ రాజకీయ నాయకుడు కాదని, ఆయన వ్యాఖ్యలను అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఆయన చేసే ప్రకటనల్లో ఒకదానికొకటి పొంతన ఉండదని దుయ్యబట్టారు.

# బీఆర్ఎస్ నేత షకీల్ అరెస్ట్

**హైదరాబాద్** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నారు. ఓ రోడ్డు ప్రమాదం కేసు నుంచి తన కుమారుడిని తప్పించే ప్రయత్నం చేసినందుకు షకీల్ పై పోలీసులు గతంలోనే వారెంట్ జారీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న షకీల్ దుబాయ్ వెళ్లిపోయి కొంతకాలంగా అక్కడే ఉంటున్నారు. తల్లి మరణించడంతో ఆమె అంత్యక్రియల్లో పాల్గొనేందుకు గురువారం ఉదయం హైదరాబాద్ విమానాశ్రయంలో దిగారు. షకీల్ భారత్ కు వస్తున్నారనే సమాచారంతో అప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.2023లో షకీల్ కుమారుడు రహేల్ వేగంగా కారు నడుపుతూ ప్రగతి భవన్ ముందు ప్రమాదానికి కారణమయ్యాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేయగా.. తన కుమారుడిని తప్పించేందుకు షకీల్ పోలీసులను తప్పుదోవ పట్టించారు. వెంటనే కొడుకును దుబాయ్ పంపించేశారు. కొడుకును తప్పించేందుకు, దుబాయ్ పారిపోయేందుకు షకీల్ సహకరించారని పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో షకీల్ పైనా పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఈ విషయం తెలిసి షకీల్ కూడా దుబాయ్ పారిపోయారు. గత కొంతకాలంగా అక్కడే ఉంటున్నారు. తల్లి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు షకీల్ కు పోలీసులు అనుమతిచ్చారని, పోలీసుల సమక్షంలో ఆయన అంత్యక్రియలకు హాజరవుతారని సమాచారం. అంత్యక్రియలు పూర్తయ్యాక షకీల్ ను పోలీస్ స్టేషన్ కు తరలించనున్నట్లు తెలిసింది.

# దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుంది బీఆర్ఎస్ తీరు

### - కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై రఘునందన్ రావు విమర్శలు

**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బీజేపీ నేత, మెదక్ లోక్‌సభ సభ్యుడు రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూముల అంశంలో దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని కేటీఆర్, హరీశ్ రావును ఉద్దేశించి అన్నారు. బీఆర్ఎస్ నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూములను అడ్డగోలుగా అమ్మేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఇప్పుడు ప్రశ్నిస్తున్న కేటీఆర్, హరీశ్ రావు ఎక్కడకు పోయారని నిలదీశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) భూములపై ఎందుకు సమీక్ష చేయలేదో చెప్పాలని అన్నారు. హెచ్‌సీయూ రికార్డులలోకి ఎందుకు ఎక్కించలేదని నిలదీశారు. ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. విశ్వవిద్యాలయ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. హెచ్‌సీయూ భూములను కాపాడాలని తాము కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని, ఇంచు భూమి పోకుండా విద్యార్థుల తరఫున పోరాడుతామని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



**హైదరాబాద్ (షార్ప్ న్యూస్) :** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా వాతావరణం చల్లగా మారిపోయింది. ఉదయం నుంచి ఉక్కపోతతో అల్లాడిన జనానికి కాస్త ఊరట కలిగింది. వారం రోజుల క్రితం హైదరాబాద్ లో వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఎండలు మండిపోయాయి. మియాపూర్, మదీనాగూడ, చందానగర్, లింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, బహదూర్‌పల్లితో పాటు చాలా ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం వర్షం పడింది. సడన్ గా కురిసిన వానతో ఆయా ప్రాంతాల్లో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చాలా చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. బల్దియా అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

# కల్తీ కల్లు కలకలం

## రోజురోజుకూ పెరుగుతున్న బాధితులు

### - ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం





**నిజామాబాద్ జిల్లా ( షార్ప్ న్యూస్ ప్రతినిధి ):** నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు ఇష్టారాజ్యంగా అమ్ముతున్నారు. ఇది తాగి జనం అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈమధ్యే గాంధారి మండలం గౌరారం గ్రామంలో 14 మంది కల్తీకల్లు తాగిన తర్వాత వింతగా ప్రవర్తిస్తూ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ఇదే సమయంలో బాన్సువాడ ప్రాంతంలోని బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లో కూడా దాదాపు 15 మంది కల్లు తాగిన తర్వాత అసాధారణంగా ప్రవర్తించి హాస్పిటల్ లో చేరారు. వారిలో ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇప్పటివరకు జిల్లాలో కల్తీ కల్లు తాగి హాస్పిటల్ లో చేరిన వారి సంఖ్య 60 దాటింది. అయినప్పటికీ ఎక్సైజ్ శాఖ స్పందించకపోవడం స్థానికుల ఆగ్రహానికి దారితీస్తోంది.

### కల్తీ కల్లు వెనుక మత్తు మాఫియా

కాసుల కోసమే కొన్ని డిపోలు కృత్రిమంగా కల్లు తయారు చేసి, మోతాదుకు మించి నిషేధిత మత్తు పదార్థాలను కలుపుతున్నారు. డైజోఫాం, ఆల్ఫ్రాజోలం లాంటి డ్రగ్స్‌ని కలిపి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. దాంతో కల్లు తాగే వారు మత్తుకు బానిసలవుతూ, వారిలో మానసిక, శారీరక సమస్యలు పెరుగుతున్నాయి. కల్లులో అడ్డగోలుగా నిషేధిత మత్తు పదార్థాలు కలపడం వల్ల అదే తాగేవారు అలవాటుగా మార్చుకుంటున్నారు. కొద్దికొద్దిగా మత్తుకు అలవాటు పడి, ఒక్క రోజు కూడా కల్లు మత్తు లేకుండా ఉండలేని పరిస్థితికి వెళ్లిపోతున్నారు. కల్తీ కల్లుకు బానిసలవుతున్నారు. ఈ వ్యాపారంలో టార్గెట్ అయినవారు రోజు వారీ కూలీలు, నిరుపేదలే. వీరి బలహీనతల్ని డిపో నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు. నిజంగా కల్లు ఉత్పత్తి అయ్యే చెట్లు ఎన్ని ఉన్నాయి... రోజూ ఎంత పరిమాణంలో కల్లు అమ్ముతున్నారు అన్న దానిపై ఎక్సైజ్ శాఖ నిఘా ఉండటం లేదు. దీన్నిబట్టి చూస్తే చాలా చోట్ల కల్లు పూర్తిగా కృత్రిమంగానే తయారవుతోందని అర్థమవుతోంది.

### ఎక్సైజ్ శాఖ మౌనం: జనం ఆగ్రహం

కల్తీ కల్లు బాధితులు రోజు రోజుకీ పెరిగిపోతున్నా ఎక్సైజ్ శాఖ మాత్రం చూసినట్టు వ్యవహరిస్తోందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ముడుపులపై కన్నేసిన అధికారులు, ప్రజల ప్రాణాలను లెక్కచేయట్లేదని బాధిత కుటుంబాలు వాపోతున్నాయి. బాధితులు సంఖ్య ఇంకా పెరగ కుండా కల్తీ కల్లు తయారీ, అమ్మకందారులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని జనం డిమాండ్ చేస్తున్నారు.

### చిప్పకూడు తింటేనే...

# సీరియస్ పొలిటీషియన్

## - ఎమ్మెల్సీ కవితపై ఫుల్ ట్రోలింగ్

**(హైదరాబాద్, షార్ప్ న్యూస్)** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేనిపోని వివాదంలో చిక్కుకున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ఆమె అనుచిత వ్యాఖ్యలు చేయడంతో సోషల్ మీడియాలో జనసైనికులు ఫుల్లుగా ట్రోలింగ్ చేస్తున్నారు. కవిత ఓ ఇంటర్వ్యూలో పవన్ ను ఉద్దేశించి " అన్ ఫార్చునేట్ లీ హి బికేమ్ ఏ డిప్యూటీ సీఎం", " హీ ఈజ్ నాట్ ఏ సీరియస్ పొలిటీషియన్" అంటూ కామెంట్ చేశారు. కవిత వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపాయి. పవన్ పై కామెంట్స్ ను జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు తట్టుకోలేకపోతున్నారు.

పవన్ ను కించపరిచేలా, ఆయన స్థాయిని తగ్గించేలా మాట్లాడటమేంటని కవితపై ఫైర్ అవుతున్నారు. సోషల్ మీడియాలో ఆమెను ఓ రేంజ్ లో ట్రోలింగ్ చేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత అరెస్ట్ అయినప్పటి వీడియోలను బయటకు తీసి కామెంట్స్ చేస్తున్నారు. సీరియస్ పొలిటీషియన్ అంటే ఇలా స్కామ్స్ చేసి అరెస్ట్ కావాలా... అని సెటైర్లు వేస్తున్నారు. మా ఖర్మ కాకపోతే చిప్పకూడు తిన్న నువ్వు కూడా పవన్ కల్యాణ్ ని విమర్శిస్తావా ... ఇలాంటి ఒక స్కామ్ చేసి జైల్లో నెలలు గడిపి చిప్పకూడు తింటేనే నీలాగ సీరియస్ రాజకీయ నాయకులు అవ్వరులే... అని కామెంట్స్ పెడుతున్నారు. కవిత లిక్కర్ స్కామ్ వల్లే తెలంగాణలో బీఆర్ఎస్, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారం కోల్పోయాయని గుర్తు చేస్తున్నారు. కేసీఆర్ కూతురిగా వారసత్వ రాజకీయాలతో కవిత ఎమ్మెల్సీ అయ్యారని జనసైనికులు మండిపడ్డారు. పవన్ చిన్న కొడుకు మార్క్ శంకర్ ప్రమాదంలో గాయపడి ఆ కుటుంబం ఆందోళనలో ఉన్న టైమ్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇంటర్వ్యూ బయటకు రావడంతో పవన్ అభిమానులు, జనసేన కార్యకర్తలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు.

# ఆగిరిపల్లిలో సీఎం సభకు ఏర్పాట్లు



ఏలూరు/ఆగిరిపల్లి (షార్ప్ న్యూస్): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాకకోసం అగిరిపల్లి ప్రజలు ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈనెల 11న ముఖ్యమంత్రి అగిరిపల్లిలో జరిగే పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. స్థానిక మార్కెట్ యార్డ్ లో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి మంత్రి పార్థసారథి ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం చంద్రబాబు 11న ఉదయం 10:30 గంటలకు ఆగిరిపల్లి చేరుకుంటారని మంత్రి తెలిపారు. ముందుగా కులవృత్తుల వారిని వారి పనిస్థలాల్లో కలుసుకుని, వారి పరిస్థితులు, సమస్యలను తెలుసుకుంటారు. తర్వాత ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలు విని, మాట్లాడతారని మంత్రి పార్థసారధి వివరించారు. తర్వాత పార్టీ కార్యకర్తలతో




సమావేశమవుతారని తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలో మామిడి రైతుల సమస్యలు, రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీటి సరఫరా, లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి లాంటి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొస్తానని మంత్రి పార్థసారథి తెలిపారు.

# అల్లు, మెగా ఫ్యామిలీ మధ్య గ్యాప్ కంటిన్యూ



**(హైదరాబాద్, షార్ప్ న్యూస్ )** అల్లు, మెగా ఫ్యామిలీ మధ్య గ్యాప్ ఇంకా కొనసాగుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. సింగపూర్ అగ్నిప్రమాదంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ చిన్నకొడుకు మార్క్ శంకర్ గాయపడి అక్కడి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం జగన్ సహా మంత్రులు, సినీ ప్రముఖులు, నటులు సానుభూతి తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఆందోళన వ్యక్తం చేశారు. కానీ, ఈ సంఘటనపై నటుడు అల్లు అర్జున్ అస్సలు స్పందించలేదు. కనీసం ఎక్స్ లో ట్వీట్ కూడా చేయలేదు. అగ్నిప్రమాదం జరిగిన టైమ్ లో ఏపీలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు మన్యం ప్రాంతంలో పర్యటిస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. డ్యూటీ ఫస్ట్, ఫ్యామిలీ నెక్ట్స్ అన్న రీతిలో పర్యటన మొత్తం ముగించుకొని, అభివృద్ధి కార్యక్రమాలు కూడా ప్రారంభించిన తర్వాతే హైదరాబాద్ కి వచ్చి సింగపూర్ కి వెళ్ళారు. పని విషయంలో అంత అంకిత భావం కనబరచిన పవన్ కల్యాణ్ ను అందరూ మెచ్చుకున్నారు. కానీ మార్క్ శంకర్ కి ప్రమాదంపై అల్లు అర్జున్ గానీ, అల్లు అరవింద్ గానీ ఫోన్ చేసినట్టు లేదా ఎక్స్ లో ట్వీట్ చేసినట్టు కూడా సమాచారం బయటకు రాలేదు. చిన్నారికి ప్రమాదం జరిగినప్పుడు... కనీసం మానవత్వంతో అయినా బన్నీ స్పందించలేదని మెగా అభిమానులు ఫైర్ అవుతున్నారు. అయితే సింగపూర్ సంఘటన జరిగిన రోజు అంటే బుధవారం నాడు బన్నీ బర్త్ డే కూడా ఉంది. కానీ అల్లు అర్జున్ కి మెగా హీరోలెవరూ బర్త్ డే విషెస్ చెప్పలేదు. దాంతో అల్లు, మెగా ఫ్యామిలీ మధ్య గ్యాప్ కంటిన్యూ అవుతున్నట్టు మరోసారి తేలిపోయింది. అంతకుముందు సంధ్య థియేటర్ సంఘటనలో బన్నీ అరెస్ట్ అయినప్పుడు పవన్ కూడా పరామర్శించలేదు. కనీసం అల్లు అర్జున్ కి అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదన్న వార్తలు వచ్చాయి. దాంతో మార్క్ శంకర్ విషయంలోనూ బన్నీ లైట్ తీసుకున్నట్టు తెలుస్తోంది. అటు ఇప్పటికే సోషల్ మీడియాలో అల్లు వర్సెస్ మెగా ఫ్యాన్స్ మధ్య వార్ నడుస్తోంది.

రెండు రోజుల క్రితం రాంచరణ్ మూవీ పెద్ది పోస్టర్ రిలీజ్ అయినప్పుడు రెండు వర్గాల మధ్య కౌంటర్స్ నడిచాయి. భారీగా కామెంట్స్ పోస్ట్ చేశారు. ఇప్పుడు ఈ గ్యాప్ మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కాణిపాకం స్వామిని దర్శించిన ఎంపి కేశినేని చిన్ని



కాణిపాకం (షార్ప్ న్యూస్): విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గురువారం చిత్తూరు జిల్లాలోని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆయన తన భార్య కేశినేని జానకి లక్ష్మీ, కుమారుడు వెంకట్ తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఎంపీకి మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం కల్పించిన తర్వాత, ఆస్థాన మండపంలో శేషవస్త్రం, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. వేద పండితులు మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు. దేశంలోని ప్రసిద్ధ వినాయక ఆలయాల్లో ఒకటైన కాణిపాకం వరసిద్ధి ఆలయాన్ని కుటుంబసమేతంగా దర్శించడం గొప్ప అదృష్టమని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర ప్రజల క్షేమానికి పనిచేస్తుందని ప్రార్థించారు. వేయేళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం రాష్ట్రంలోని ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రంగా కొనసాగుతోందని ఎంపీ కేశినేని చిన్న అన్నారు.

# నర్సింగ్ విద్యలో భారీ మార్పులు

## - సెట్ తో ప్రవేశాలు





**అమరావతి (షార్ప్ న్యూస్ బ్యూరో):** ఏపీలో నర్సింగ్ విద్యా సంస్థల నాణ్యతను మెరుగుపర్చేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయంలో మూడు గంటలపైగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నర్సింగ్ విద్యలో ప్రస్తుతం ఎదురయ్యే సమస్యలపై చర్చించి, అనేక నిర్ణయాలను తీసుకున్నారు. ప్రస్తుతం నవంబర్ నెలలో జరిగే నర్సింగ్ కోర్సుల ప్రవేశాలను ఇకపై జూలైలోనే పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇంతవరకు వివిధ కారణాల వల్ల ప్రతి ఏడాది నవంబర్ వరకు ప్రవేశాలు జరుగుతుండగా, ఇకపై జూన్ రెండో వారంలో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించి, జూలైలోనే అడ్మిషన్లు పూర్తి చేస్తారు. 2025-26 విద్యాసంవత్సరం నుంచి ఈ విధానం అమలవుతుంది. ఇది దేశంలోనే మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. రాష్ట్రంలో బీఎస్సీ (నర్సింగ్) కోర్సులకు ఏడాదికి దాదాపు 13,000 సీట్లు ఉన్నాయి. ఇంతవరకు ఈ ప్రవేశాలు నీట్, ఎంసెట్ లాంటి పరీక్షల మార్కుల ఆధారంగా జరుగుతుండగా, ఇకపై కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా మాత్రమే అడ్మిషన్లు జరుగుతాయి. బయోలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ (బీపీసీ) గ్రూపుతో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షకు అర్హులు. కొన్ని రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా నర్సింగ్ ప్రవేశాలు జరిగినప్పటికీ, అది విద్యార్థుల ప్రయోజనానికి భంగం కలిగిస్తుందని మంత్రి వివరించారు. జనరల్ నర్సింగ్ మిడ్వైఫరీ (జిఎన్ఎం) కోర్సులకు కూడా ప్రవేశ పరీక్షలు నిర్వహించేందుకు చట్టబద్ధమైన బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఏర్పాటు చేయాలన్న అసోసియేషన్ ప్రతినిధుల సూచనను మంత్రి అంగీకరించారు. అయితే, జిఎన్ఎం కోర్సులకు ఏడాదికి రూ.15,000, బీఎస్సీ (నర్సింగ్) కోర్సులకు రూ.19,000 మాత్రమే ఫీజు నిర్ణయించడం వల్ల నాణ్యమైన విద్యను అందించడంలో సమస్యలు ఎదురయ్యాయని ప్రతినిధులు మంత్రికి ఫిర్యాదు చేశారు. దీనిపై వాస్తవిక దృక్పథంతో పునఃపరిశీలన జరపాలని మంత్రి ఆదేశించారు. 20 ఏళ్ల తర్వాత నర్సింగ్ విద్యలో ఎదురయ్యే సమస్యలపై చర్చించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన అసోసియేషన్, ఈ నిర్ణయాలు సమస్యల పరిష్కారానికి దారి తీస్తాయని ఆశాభావం వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వచ్చిన నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణలో 604 కొత్త బ్రాండ్లు...

**హైదరాబాద్ :** దేశంలో ఎక్కువ మద్యం అమ్మకాలు, సేవించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరుగా మారింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ సర్కార్ కూడా ప్రజలతో ఎక్కువ మద్యం తాగించాలని చూస్తోంది. ఈమేరకు కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే కొత్త బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ మద్యం మార్కెట్లో కొత్త బ్రాండ్ల ఆగమనానికి మార్గం సుగమమవుతోంది. అబ్కారీ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, వీటిలో ఇండియన్, విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బేవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్ కొత్త బ్రాండ్ల అమ్మకాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. అదే సమయంలో, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా రాజుకుంది, రెండు వర్గాలూ ఆదాయం, నిబంధనలపై ఆరోపణలు-ప్రత్యారోపణలతో వాతావరణాన్ని వేడెక్కించాయి. ఈ కథనం ఈ అంశాలను వివరంగా చర్చిస్తుంది.తెలంగాణ అబ్కారీ శాఖ ప్రకారం, మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు సమర్పించబడ్డాయి. వీటిలో 331 ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు, 273 విదేశీ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. ఈ దరఖాస్తుల్లో 47 కొత్త కంపెనీల నుంచి 386 బ్రాండ్లు, 45 పాత కంపెనీల నుంచి 218 బ్రాండ్లు ఉన్నాయి. ఈ బ్రాండ్ల అమ్మకాల కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ దరఖాస్తులను ఆహ్వానించింది, దీనివల్ల మద్యం మార్కెట్లో వైవిధ్యం, పోటీ పెరిగే అవకాశం ఉంది. ఈ కొత్త బ్రాండ్లు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందించడంతో పాటు, రాష్ట్ర ఆదాయాన్ని కూడా పెంచవచ్చని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణలో మద్యం వినియోగం గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా సుమారు రూ.30,000 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ అంచనా. కొత్త బ్రాండ్ల ఆగమనంతో ఈ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే, కొత్త బ్రాండ్ల పరిచయం వల్ల స్థానిక బ్రాండ్లపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. విదేశీ బ్రాండ్ల రాకతో ప్రీమియం మద్యం వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది, ఇది రాష్ట్రంలోని హై-ఎండ్ బార్లు, రెస్టారెంట్లకు లాభదాయకంగా మారవచ్చు.బ్రాండ్ల దరఖాస్తులతో పాటు, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా తెరపైకి వచ్చింది. తెలంగాణ వైన్స్ డీలర్స్ అసోసియేషన్, బార్స్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. రాష్ట్రంలో మద్యం ఆదాయంలో 85% వైన్ షాపుల ద్వారా, కేవలం 15% బార్ల ద్వారా సమకూరుతుందని వైన్స్ డీలర్స్ ఆరోపించారు. అయినప్పటికీ, బార్లకు రాత్రి 12 గంటల వరకు వ్యాపార అనుమతి ఉండగా, వైన్ షాపులు రాత్రి 10 గంటలకే మూసివేయాలని నిబంధన ఉందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిబంధనలు వైన్ షాపులపై ఆంక్షలుగా పనిచేస్తున్నాయని, బార్లకు మాత్రం అనవసరమైన వెసులుబాటు కల్పిస్తున్నాయని వారు ఆరోపించారు.బార్స్ అసోసియేషన్, మరోవైపు, వైన్ షాపులు తమ వ్యాపారంపై ప్రభావం చూపుతున్నాయని, రాత్రి వేళల్లో మద్యం అమ్మకాలను నియంత్రించాలని వాదిస్తోంది. ఈ వివాదం రాష్ట్రంలో అబ్కారీ నిబంధనలపై కొత్త చర్చకు దారితీసింది, ప్రభుత్వం ఈ రెండు వర్గాల మధ్య సమతుల్యతను ఎలా సాధిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కొత్త బ్రాండ్ల దరఖాస్తులతో అబ్కారీ శాఖ ముందు కొన్ని సవాళ్లు ఉన్నాయి. మొదట, ఈ బ్రాండ్ల నాణ్యత, ధరల నియంత్రణను పర్యవేక్షించడం. రెండవది, నకిలీ మద్యం, అక్రమ అమ్మకాలను నియంత్రించడం. గతంలో తెలంగాణలో నకిలీ మద్యం సరఫరా కేసులు నమోదైన నేపథ్యంలో, కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. అందుకే, అబ్కారీ శాఖ కఠినమైన తనిఖీలు, నిబంధనల అమలుపై దృష్టి సారించాల్సి ఉంది. అదే సమయంలో, వైన్ షాపులు, బార్ల మధ్య వివాదాన్ని పరిష్కరించి, నిబంధనలను సమానంగా అమలు చేయడం కూడా అధికారులకు సవాలుగా మారిందితెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తోంది. అబ్కారీ శాఖ ద్వారా సేకరించిన రాబడి రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతోంది. అయితే, మద్యం వినియోగం పెరగడం వల్ల సామాజిక సమస్యలు?మద్యపాన అలవాటు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు?కూడా పెరుగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయా అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచడంతో పాటు, మద్యం వినియోగం వల్ల కలిగే సామాజిక సమస్యలను తగ్గించేందుకు సమగ్ర విధానం రూపొందించాల్సి ఉంది.

## పోలీసులపై జగన్ వ్యాఖ్యలను
# ఖండించిన పురందేశ్వరి

**అమరావతి** ఏ రాజకీయ నాయకుల చొరవతోను,ఏదొక వ్యవస్థ చొరవతోను పోలీసులు అవ్వరు. ఎంతో కష్ట తరమైన పరీక్షల్లో ఉత్తిర్ణులు అయ్యాక వారు ఆ అర్హత సాధిస్తారని బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శాంతి భద్రత లని కాపాడే బాధ్యతని వారి భుజాన వేసుకునేటువంటి నాలుగోవ సింహం గా పోలీస్ వ్యవస్థని ప్రతి ఒక్కరు గుర్తిస్తుంటారు. వారి ప్రాణాలని పెట్టి శాంతి భద్రతలని కాపాడటంలో ప్రధాన పాత్ర పోసిస్తారు. నాలుగోవ సింహం గా పరిగినించబడిన పోలీస్ వ్యవస్థని ఉద్దేశించి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ఖండిస్తున్నామని అన్నారు. సత్యసాయిజిల్లా ఎస్పీ ఒక మహిళ అని కూడా లేకుండా విచక్షణ కోల్పోయి జగన్ వ్యాఖ్యాణించటం సమంజసం కాదు. 5వేల మంది మహిళ పోలీస్ లు ఉన్నారనే విషయం జగన్ కి తెలుసా అని ప్రశ్నించారు.ఈ వ్యాఖ్యలు కేవలం ఆ మహిళలనే కాదు ఆ వ్యవస్థలో పని చేసే ప్రతి ఒక్కరిని కించపరిచాయి. జగన్ మోహన్ రెడ్డి ఆ వ్యవస్థకి క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

## పుష్ప గ్రాండ్ కన్వెన్షన్‌లో మెగా జాబ్‌మేళా
## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి టౌన్, 10 ఏప్రిల్:** ఈనెల 26వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో జరిగే మెగా జాబ్ మేళా నిర్వహణకి సంబంధించిన ఏర్పాట్లను ఈరోజు గురువారం సింగరేణి, పోలీస్, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. జాబ్ మేళా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పది వేల నుండి పదిహేను వేల మంది నిరుద్యోగ అభ్యర్థులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. టాస్క్ ప్రతినిధులను సమన్వయం చేసుకుని స్టాల్స్, రిజిస్ట్రేషన్ సెంటర్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు వచ్చే యువతీ, యువకులు ఇంటర్వ్యూలో పాల్గొనేలా సరిగా గైడ్ చేసేలా వాలంటీర్లను నియమించాలని సింగరేణి జీఎం ను కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులకు రవాణా సదుపాయం, ఎండను దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, మజ్జిగ పాకెట్స్, భోజన వసతి అందుబాటులో ఉండేలా చూసుకో వాలన్నారు. అదేవిధంగా, అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయం చేసుకుని జాబ్ మేళాను సక్సెస్ చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

## హెచ్ సీయూకు సుప్రీంకోర్టు
# సాధికారిక కమిటీ

**హైదరాబాద్** సుప్రీం కోర్టు నియమించిన సాధికారిక కమిటీ గురువారం నాడు కంచె గచ్చిబౌలిలో క్షేత్రస్థాయి పర్యటించింది.

హెచ్ సీయూ ఇష్యూపై ఈనెల 16 వరకు స్టే వున్న సంగతి తెలిసిందే. ఇక్కడి పరిస్థితులు తెలుసుకునేందుకు సుప్రీంకోర్టు కమిటీ వచ్చింది. గతరాత్రి ఢిల్లీ నుండి నగరానికి చేరుకున్న కమిటీతో కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్ తో పాటు మరో ముగ్గురు సభ్యులున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు హెచ్ సీయూకు కమిటీ చేరుకుంది. కంచె గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయి పరిశీలన,వాస్తవ పరిస్థితులపై కమిటీ ఆరా తీసింది.

## హాలియాలో బీఆర్ఎస్ పార్టీ
# సన్నాహక సమావేశం

**నల్గొండ** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాబోయే రజతోత్సవ సభకు సమాయత్తమవుతున్నారు. వరంగల్లో ఈ నెల 27న జరగబోయే భారీ బహిరంగ సభ విజయవంతం కోసం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ దిశానిర్దేశం చేశారు. హాలియా పట్టణ కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలు మరియు రెండు మున్సిపాలిటీల ముఖ్య నాయకులతో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, పార్టీ శ్రేణులకు రాబోయే సభ ప్రాముఖ్యతను వివరించారు.

# ప్రజా దర్బార్‌లో పాల్గొన్న మంత్రి అనిత

**అనకాపల్లి** నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద హోం మంత్రి అనిత ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా వివిధ నియోజకవర్గాల నుండి ప్రజాదర్బార్ కు అర్జీదారులు తరలివచ్చారు. కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారం, మరికొన్ని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# రాష్ట్రంలో పకడ్బందీగా భూసర్వే

**అమరావతి** జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా భూయజమానులకు, సర్వే శాఖ ఉద్యోగులకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రీ సర్వే ప్రతిష్టాత్మకంగా సాగుతోంది. ఈ సర్వేలో పాల్గొంటున్న ఉద్యోగులు, అధికారులకు నా అభినందనలు. రైతుల, భూ యజమానుల హక్కులను రక్షించేవిధంగా పొలం గట్ల పైన తిరుగుతూ సర్వే ఉద్యోగులు కష్టపడుతున్నారు. గత ప్రభుత్వం రీ సర్వేను భ్రష్టు పట్టించింది. తప్పుల తడకగా నిర్వహించింది. మా ప్రభుత్వం ఆ తప్పులను సరి చేస్తోంది. రీ సర్వేను ఎంతో పకడ్బందీగా చేస్తున్నాం. అందులో సర్వే శాఖ ఉద్యోగులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

## కొండగట్టులో నేటి నుండి
# చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు

**- కొనసాగుతున్న ఏర్పాట్లు... ఈ నెల 12న చిన్న హనుమాన్ జయంతి**

**కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు లో నేటి నుండి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ప్రతి యేటా మహా రాష్ట్ర నుండి.,, భీవండి, తెలంగాణ అన్ని జిల్లాల నుండి భక్తులు, దీక్షా పరులు,స్వామి వారిని దర్శించుకుంటారు. 41,21,11,రోజుల దీక్షను హనుమాన్ జయంతి రోజున కోరికల ఇరుము డితో వెళ్లి స్నానమాచరించి దర్శనం చేసుకుని ఇరుముడిని కడుతారు. ఈ సారి 3లక్షల మంది హాజరు కానున్నట్లు భావిస్తున్నారు.

### కొనసాగుతున్న ఏర్పాట్లు

చిన్న హనుమాన్ జయంతికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున రానునుండడంతో భక్తుల సౌకర్యార్థం భారీ కేడ్ల నిర్మాణం, కోనేరు పరిశుభ్రత, త్రాగు నీటి వసతులపై దృష్టి సారించారు. ట్రాఫిక్ కంట్రోల్ కు ప్రత్యేక సిబ్బంది ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు అవసరం మేరకు లడ్డు పులిహోర తయారు చేస్తున్నారు. ఈ ఉత్సవాలకు ఆర్ టి సి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. కొండగట్టు, వేములవాడ వెళ్ళడానికి వీలుగా ఏర్పాట్లు చేస్తారు. సుదూర ప్రాంతాల నుండి దీక్ష పరులు కాలి నడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

# వాటర్ పార్క్ నిర్వహకులపై కేసు నమోదు

**విశాఖపట్నం** విశాఖలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే వాటర్ పార్కుకు వెళ్లిన ఏడేళ్ల బాలుడు రుషి మృతి చెందాడని ఈస్ట్ జోన్ పోలీసులు తెలిపారు. కనీస అను మతులు లేకుండానే వాటర్ పార్క్ నిర్వహిస్తున్నారని ఏసీపీ లక్ష్మణ మూర్తి వెల్లడించారు. వాటర్ పార్క్ వద్ద శిక్షణపొందిన నిపుణులు లేక పోవటం, సాయంత్రం 6 దాటిన తరువాత టికెట్ విక్రయించటం వంటి నిర్లక్ష్యాల వల్లే, రుషి మరణించాడని వివరించారు. స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# పోలీసుల అదుపులో మాజీ ఎమ్మెల్యే షకీల్

**హైదరాబాద్** మాజీ ఎమ్మెల్యే షకీల్ ను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు షకీల్ వచ్చాడు. ఎయిర్పోర్టో షకీల్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్పై అరెస్ట్ వారెంట్ లు జారీ అయ్యాయి. కొన్ని నెలలుగా దుబాయ్లో ఉంటున్న షకీల్ ను తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు పోలీసులు అనుమతిచ్చారు.

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు

**అనంతపురం** కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదుఅయింది. వైసీపీ కార్యకర్తల తోపులాటలో గాయపడిన కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్ రెడ్డిపై పోలీసులు కేసు నమెదు చేసారు. ప్రకాష్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టడంతోనే జగన్ హెలికాప్టర్లో వచ్చిన సమయంలో బారికేడ్లు తోసుకొని కార్యకర్తలు లోపలికి వచ్చినట్లు సమాచారం.

## శ్రీవారి సేవలో
# 'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రబృందం

**తిరుమల** అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రబృందం శ్రీవారిని దర్శించుకుంది. కళ్యాణ్ రామ్, విజయశాంతితో పాటు మూవీలోని పలువురు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వేద పండితులు చిత్ర యూనిట్కు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని కళ్యాణ్ రామ్ తెలిపారు. ప్రేక్షకులు 'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ఈ మూవీ ఏప్రిల్ 18న విడుదల కానుంది.

## కూటమి ప్రభుత్వం ఇలాంటి అరాచకాల్ని
# ఉపేక్షించకూడదు

**- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

**గాజువాక** పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతామని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని తెలుగు శక్తి డిమాండ్ చేస్తోంది. సత్య సాయి జిల్లా రాప్తాడులో మంగళవారం.

వైయస్ జగన్ పర్యటించిన నేపథ్యంలో పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ వ్యాఖ్యలు చేయడం శోచనీయం. ఒక మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడటం వల్ల ప్రజలలో పోలీసులు పట్ల చులకన భావం ఏర్పడుతుంది. ఈ క్రమంలో అతడిని అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని తెలుగు శక్తి అధ్యక్షుడుగాజువాక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన కంప్లైంట్ స్వీకరించి రసీదు ఇచ్చారు ఒక ప్రకటనలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు.

# మహిళ సెల్ఫీ ఆత్మహత్యయత్నం

**నిజామాబాద్** ఇందల్వాయి మండలం తీర్మాన్ పల్లి లో సెల్ఫీ వీడియో కలకలం రేపింది. తన వ్యవసాయ భూమి కొనుగోలు చేసిన వ్యక్తి డబ్బులు ఇవ్వకపోవడం పై వివాదం చెలరేగింది. డబ్బుల చెల్లించకుండా తనపై దాడి చేశారంటూ బాధితురాలు సంధ్యరాణి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసింది. సెల్ఫీ వీడియో ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది బాధితురాలు సంధ్య. ఆమెను స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

## కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సేవలను పరిశీలించిన మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టర్

గురువారం నుండి స్లాట్ బుకింగ్ విధానం మొదలైన నేపథ్యంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సేవలను పర్యవేక్షించిన మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ.తెలంగాణ రాష్ట్రం లో ఈ రోజు నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజి స్ట్రేషన్లు చేసుకునే కార్యక్రమం అమల్లోకి వచ్చింది.రాష్ట్రం లోని 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని పైలట్ ప్రాతిపదికన అమలు చేసారు.రిజిస్ట్రేషన్ లావాదేవీల రద్దీని తగ్గించేలా ఒక్క రోజులో పనివేళలను 48 నలభై ఎనిమిది స్లాట్లుగా విభజించారు..కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రద్దీ దృష్టా అదనంగా ఇద్దరు అనగా 3 ముగ్గురు రిజిస్టర్ లు విధులను నిర్వహిస్తూ తలా 48 స్లాట్లు మొత్తం 144 రిజిస్ట్రేషన్ చేస్తారు.క్రయవిక్రయదారులు తమ అనుకూల మైన తేదీ, సమయంలో స్లాట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధా నాన్ని అమల్లోకి తేవడం ద్వారా ప్రజలు గంటలకొద్దీ నిరీక్షించకుండా 10-15 నిమి షాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది.ఈ కార్యక్రమం లో కలెక్టర్ తో పాటు జిల్లా రిజిస్టర్, మండల రెవెన్యూ అధికారులు,, తదితరులు పాల్గొన్నారు

49ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ..ఆటోలో జిలెటిన్ స్టిక్స్ గుర్తింపు
కరీంనగర్
గంగాధర మండలం మధురానగర్ సమీపంలో ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొన్నాయి. ఘటన కారణంగా ఆటోలో అక్రమంగా తరలిస్తున్నజిలిటిన్ స్టిక్స్ బయటపడ్డాయి. మధురానగర్ ఎత్తుబోడ వద్ద కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు ఆర్టీసీ బస్సు వెళ్తుంది. జగిత్యాల నుంచి కరీంనగర్ వైపు వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తాపడగా ఆటోలో నుంచి రెండు కాటన్ బాక్సుల్లో జిలిటిన్ స్టిక్స్ బయటపడ్డాయి. రెండు కాటన్ బాక్స్ లను మురికి కాలువలో పడేసి ఆటో డ్రైవర్ పారిపోయాడు. పోలీసులు జిలిటిన్ స్టిక్స్ ను స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. బస్సు ప్రయాణికులు మాత్రం తృటిలో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.
==========================
50సుప్రీం కమిటీని కలిసిన బీఆర్ఎస్ బృందం
హైదరాబాద్
సుప్రీం కోర్టు పరిధిలోని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తో తాజ్ కృష్ణా హోటల్ మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలోని బృందం భేటి అయింది. కంచె గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయి పరిశీలన, వాస్తవ పరిస్థితుల పై కమిటీ కి నివేదిక బీఆర్ఎస్ పార్టీ బృందం సమర్పించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో వాస్తవాలను కమిటీకి వివరించింది. బృందంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ నేతలు దేవిప్రసాద్,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు. .

## కేయూలో కాంట్రాక్ట్
# అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళన

**వరంగల్ :** వరంగల్ జిల్లాలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళనకు దిగారు. గురువారం నాడు కేయూ యూనివర్సిటీ బంద్ కు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధులు బహిష్కరించి ఆందోళన చేసారు. జీవో 21 రద్దు చేయాలాని డిమాండ్ చేసారు. తమను రెగ్యులరైజ్ చేసినాకే కొత్త రిక్రూట్మెంట్లు చేయాలని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు అన్నారు.

# అక్రమ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్** బోర్డు నిబంధనలను ఉల్లంఘిస్తున్న అక్రమ ఇంటర్మీడియట్ కాలేజీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని..తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషన్ కు బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్,విద్యార్థి నాయకులు పిర్యాదు చేసారు. ఇంటర్మీడియట్ కళాశాలలు బోర్డు నుండి సరైన అనుమతి లేకుండా అనేక కళాశాలలు పనిచేస్తున్నాయి. ఈ సంస్థలు బోర్డు నిర్దేశించిన ప్రాథమిక నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా ఎలాంటి నియంత్రణ లేకుండా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. వేసవి సెలవులకు సంబంధించి ఇంటర్మీడియట్ బోర్డు నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ,కాలేజీలో చాలా మంది వేసవిలో అనధికార తరగతులను కొనసాగిస్తూనే ఉన్నారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి విద్యార్థులపై అనవసరమైన విద్యా మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నారు.

విద్యార్థులను,తల్లిదండ్రులను దోపిడీ చేయడమే కాకుండా మన రాష్ట్రంలో విద్యావ్యవస్థ సమగ్రతను దెబ్బతీస్తున్నాయి. అఫిలియేషన్, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న అన్ని కళాశాలలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవలని డిమాండ్ చేశారు. పారదర్శక విద్యా వ్యవస్థను నిర్ధారించడంలో బోర్డు తన బాధ్యతను నిలబెట్టుకోవాలని కోరారు.

## గులాబీ దండు కదం తొక్కాలి...
# ఓరుగల్లు దద్దరిల్లాలి...

**- కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలి.**

**- 25 వసంతాల గులాబీ జాతర విజయవంతం చేయండి.**

- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్. **గోదావరిఖని** గులాబీ దండు కదం తొక్కాలి...ఓరుగల్లు దద్దరిల్లాలి... కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలి... 25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా బుధవారం రాత్రి గోదావరిఖని పట్టణంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్లో రామగుండం నియోజకవర్గం పార్టీ ముఖ్యనేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో అవమానాలు... మరెన్నో అవహేళనలు... అన్నిటినీ అధిగమించి... తొలి సిఎం కేసీఆర్ నాయకత్వం లో స్వరాష్ట్రాన్ని సాధించి... 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి. సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజ లను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు.

కేసీ ఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకి రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలి వెళ్లాలి. రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయిందని .. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేశారు.. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పెడుతున్నారని మూగ జీవాలు గొస రేవంత్ రెడ్డిని తగులుతుందన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని స్థానిక కాంగ్రెస్ పార్టీని నిలదీస్తే నాపైన, మా పార్టీ నాయకుల పైన 12 కేసులు పెట్టించారన్నారు. ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కుంటుపడిపోయింది. పూర్తిగా గాడి తప్పింది. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజలకు చేసిందేమీలేదు.

పాలనపై ప్రజలు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నరు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలను నమ్మి తాము మోస పోయామని భావిస్తున్నరు. ప్రభుత్వంపై రోజురోజుకూ ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నది. ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నరు. ఈ నెల 27న మన ఇంటి పార్టీ పండుగకు స్వచ్ఛందంగా తరలుదాం.. విజయవంతం చేద్దామని ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి నడిపెల్లి మురళీధర్ రావు పెంట రాజేష్ జె.వి. రాజు గోపు అయులయ్య పాముకుంట్ల భాస్కర్ రమణారెడ్డి కల్వచర్ల కృష్ణ వేణి రాకం వేణు కుమ్మరి శ్రీనివాస్ జనగాన కవిత సరోజినీ అచ్చే వేణు నూతి తిరుపతి చెలకలపల్లి శ్రీనివాస్ మేడి సదానందం జక్కుల తిరుపతి మేతుకు దేవరాజ్ ముద్దసాని సంధ్యా రెడ్డి గుంపుల లక్ష్మి సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకన్న రామరాజు నీరటి శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ కొడి రామకృష్ణ చింటూ ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మాతో పెట్టుకుంటే....

# బంగ్లాదేశ్‌కు భారత్ గట్టి షాక్

( మేడుకొండూరు విష్ణుకుమార్, సీనియర్ జర్నలిస్ట్ )





బంగ్లాదేశ్ కు భారత్ ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. బంగ్లాదేశ్‌తో ఉన్న కీలక ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ భూభాగం ద్వారా మూడు దేశాలకు బంగ్లాదేశ్ సరుకులు తరలించుకునే సౌకర్యాన్ని ఇకపై కొనసాగించబోమని ప్రకటించింది. ఈ నిర్ణయం కేవలం వాణిజ్య పరంగా కాకుండా, దౌత్యరంగంలోనూ ఆ దేశానికి సంకేతాలిచ్చే చర్యగా విశ్లేషకులు భావిస్తున్నారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని తీసుకోవడానికి ప్రధాన కారణం. బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మొహమ్మద్ యూనస్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలే అని అర్థమవుతోంది. చైనాతో సంబంధాల కోసం ఆశ పడుతున్న ఆయన... భారత ఈశాన్య రాష్ట్రాలను 'ల్యాండ్‌లాక్డ్' ప్రాంతాలుగా పేర్కొన్నారు. బంగాళాఖాతంపై తమదే ఆధిపత్యమని యూనస్ చేసిన వ్యాఖ్యలు భారత్ తీవ్ర ఆగ్రహానికి కారణం అయ్యాయి. 2020లో ప్రారంభమైన ఈ ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యం ద్వారా బంగ్లాదేశ్ తన ఎగుమతులను భారత భూమి మీదుగా భూటాన్, నేపాల్, మయన్మార్ లాంటి దేశాలకు చేరవేసే అవకాశం పొందింది. అయితే ఈ రూట్ వల్ల భారత విమానాశ్రయాలు, పోర్టులు అధికంగా రద్దీ అవుతుండటం, స్వదేశీయ ఎగుమతులకు ఆటంకం కలగడం, లాజిస్టిక్స్ ఖర్చులు పెరగడం లాంటి సమస్యలు తలెత్తాయి. పైగా, యూనస్ వ్యాఖ్యలతో భారత్ ఈ సౌకర్యాన్ని కొనసాగించకూడదనే అభిప్రాయానికి వచ్చింది. ఏప్రిల్ 8, 2025న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ ఒక సర్క్యులర్ జారీ చేసింది. 2020లో జారీ చేసిన పాత సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేసింది. అయితే, ఇప్పటికే భారత్ భూభాగంలో ఉన్న సరుకులు మాత్రం గమ్యస్థానాలకు తరలించేందుకు అనుమతిస్తామని తెలిపింది.

## దౌత్య సంబంధాలకు ఇబ్బందే

బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మొహమ్మద్ యూనస్ చైనా పర్యటనలో భారత్ ను తక్కువగా అంచనా వేస్తూ కామెంట్స్ చేయడంపై ఢిల్లీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఈశాన్య రాష్ట్రాలు సముద్ర మార్గాలకు అవకాశం లేకపోయినా, అవి భారత్‌కు చాలా ముఖ్యమైన ప్రాంతాలు. వాటిపై బంగ్లాదేశ్ ఆధిపత్యాన్ని ప్రకటించడం దౌత్య రీతులను అవమానించడమేనని భావించిన భారత్ కఠిన నిర్ణయం తీసుకుంది. భారత ప్రధాని మోడీ, బిమ్ స్టెక్ సమావేశంలో యూనస్‌తో సమావేశమైనప్పుడు, మైనారిటీ హిందువులు, బౌద్ధులు ఇతరుల హక్కులపై చర్చలు జరిగినట్టు తెలిపారు. బంగ్లాదేశ్ మాత్రం షేక్ హసీనాను భారత్ నుంచి తిరిగి పంపించాలన్న అంశాన్ని మాత్రమే హైలైట్ చేయడం వివాదాస్పదమైంది. ఈ పరిణామాలన్నీ కలిసి ట్రాన్స్‌షిప్‌మెంట్ రద్దుకు దారితీశాయి.

## వాణిజ్యంపై తీవ్ర ప్రభావం ?

బంగ్లాదేశ్ ఎగుమతులపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావ చూపించే అవకాశముంది. ముఖ్యంగా టెక్స్‌టైల్, రెడీమేడ్ గార్మెంట్స్ లాంటి రంగాలు భారత్ ద్వారా ట్రాన్సిట్ సదుపాయం పొందుతూ వచ్చాయి. ఇకపై ఈ మార్గం లేకపోవడం వల్ల బంగ్లాదేశ్ లాజిస్టిక్స్‌లో కొత్త రూట్ వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఖర్చులు పెరగడం, ఆలస్యం, పోటీ తక్కువవడం లాంటి అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశముంది. అయితే భారత్ మాత్రం ఈ నిర్ణయం భూటాన్, నేపాల్ లాంటి ల్యాండ్‌లాక్డ్ దేశాల ట్రాన్సిట్ హక్కులను ప్రభావితం చేయదని స్పష్టం చేసింది. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల ప్రకారం ఆ దేశాలకు సదుపాయాలు కొనసాగుతాయని తెలిపింది. ఇక భారత ఎగుమతి రంగం విషయానికొస్తే, ట్రాన్స్‌షిప్‌మెంట్ రద్దు వల్ల వాణిజ్య పోటీలో కొంత ఊపిరి పీల్చుకునే అవకాశముంది. టెక్స్‌టైల్, జెమ్స్ అండ్ జ్యువెలరీ, ఫుట్‌వేర్ లాంటి రంగాల్లో భారత్‌కు పోటీగా ఉన్న బంగ్లాదేశ్ ఇప్పుడు కొంత వెనుకబడే అవకాశముంది. అంతేకాదు, ట్రంప్ తీసుకొచ్చిన కొత్త సుంకాల కారణంగా బంగ్లాదేశ్ ఎగుమతులకు అమెరికా మార్కెట్‌లో ఎదురుదెబ్బ తగిలే ఛాన్స్ ఉంది. భారత్ తాజా చర్యలతో ఆ దేశంపై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచేలా ఉంది. భారత్ తీసుకున్న నిర్ణయం కేవలం వాణిజ్య పరమైనదే కాక, భద్రతా, దౌత్య, ఆర్థిక ప్రయోజనాల దృష్టితో కూడా తీసుకున్నట్టు అర్థమవుతోంది. దక్షిణాసియా రాజకీయాలు ఈ చర్యలతో కొత్త దిశలో సాగవచ్చని విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. రాబోయే రోజుల్లో భారత్%–%బంగ్లాదేశ్ సంబంధాలు ఎటు మలుపు తిరుగుతాయో చూడాలి.

# సామాజిక అసమానత,అస్పృశ్యత లపై సమరం చేసిన సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

## – నేడు ఆయన జయంతి



కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు. స్త్రీలు చదువుకోవాల్సిందే అని పట్టుబట్టి.. ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త. బడుగు, బలహీన, పీడిత వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడు? మహాత్మా జ్యోతిరావు పూలే. భౌతికంగా ప్రపంచాన్ని వదిలి 129 ఏళ్లయినా.. బడుగుల మేలు కోసం పూలే పడిన ఆరాటం? ఇప్పటికీ స్ఫూర్తిని పంచుతోంది. ఇవాళ ఆ మహనీయుడి వర్థంతి సందర్భంగా.. పూలే సేవలను దేశం స్మరించుకుంటోంది.మహాత్మా జ్యోతిరావు పూలే. సమాజంలో అన్ని వర్గాలకూ సమాన హక్కులు ఉండాలనీ.. స్త్రీలు సంఘంలో భాగం కావాల్సిందే అని పోరాటం చేసి.. దేశాన్నే మేల్కొలిపిన మహనీయుడు. అగ్రవర్ణాల నుంచి కుల వివక్షను ఎదుర్కొన్నా.. ఆఖరికి చదువుకునేందుకు పరిస్థితులు సహకరించకున్నా.. అన్నీ తట్టుకుని.. అందరి కోసం జీవితం అంకితం చేశారు పూలే. వెనకబడిన కుటుంబంలో పుట్టి.. చిన్నప్పటి నుంచే కష్టాలు ఎదుర్కొన్న పూలే.. సత్య శోధక్ సమాజ్ పేరుతో ఓ సంస్థ ఏర్పాటు చేశారు. బలహీన వర్గాల తరపున పోరాడారు. వారికి అన్ని హక్కులూ అందాలని గొంతెత్తారు. పూలే బాల్యం కష్టాలతో మొదలైంది. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో.. 1827 ఏప్రిల్ 11న పూలే పుట్టారు. 9 నెలల వయసులోనే పూలే తల్లి చిమన చనిపోయారు. తండ్రి గోవిందరావు ఇంకో పెళ్లి వద్దనుకోవడంతో నర్సు సంరక్షణలో పెరిగారు. ఇబ్బందుల మధ్యే.. ప్రాథమిక విద్య పూర్తి చేశారు. చివరికి చదువు మానేసి తండ్రికి వ్యవసాయ పనుల్లో సహాయపడ్డారు. 12 ఏళ్ల వయసులోనే.. సావిత్రీబాయితో పూలే వివాహం జరిగింది. అప్పటి వరకు.. బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ పెరిగిన పూలే.. పెళ్లి తర్వాత అందరి సంక్షేమం కోసం ఇంటి నుంచే కార్యాచరణ మొదలు పెట్టారు.సమాజంలో మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా పూలే పని చేశారు. భార్య సావిత్రీబాయికి చదువు చెబుతూ.. మహిళా విద్య కోసం పోరాటం మొదలు పెట్టారు. ఆమె కూడా సహకరించడంతో.. పూలే మరింతగా జనాల్లోకి వెళ్లారు. 1848లో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా ఓ స్కూల్ ను ఏర్పాటు చేశారు. ఇలాంటిది.. దేశంలో ఇదే మొదటిదని కొందరంటారు. ఇక.. అగ్రవర్ణానికి చెందిన స్నేహితుడి ఇంట్లో పెళ్లికి వెళ్లి.. అవమానానికి గురైన పూలే.. ఆ సందర్భం నుంచి బలహీన వర్గాల తరపున పోరాటానికి సిద్ధమయ్యారు. కుల, మతాకు అతీతంగా.. ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలంటూ గొంతెత్తారు.పూలే పోరాటానికి సమాజంలోని అన్ని వర్గాలనుంచి మెల్లగా మద్దతు పెరిగింది. ఇదే ఉత్సాహంతో.. 1851లో అమ్మాయిల కోసం పెద్ద స్కూల్ ఏర్పాటు చేశారు. గణితం, చరిత్ర, జాగ్రఫీ బోధిస్తూ? ప్రపంచంపై అవగాహన కల్పించారు. ఇలాంటివే మరిన్ని స్కూళ్లు ఏర్పాటు చేసి బాలికల విద్య కోసం వీలైనంతగా కృషి చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన పూలే? వితంతువుల పెళ్లిళ్లకు అండగా నిలిచారు. గర్భవతులుగా ఉన్న వితంతువుల కోసం ప్రత్యేక సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. భార్య సావిత్రీబాయితో కలిసి.. అంటరానితనం రూపుమాపేందుకు జనంలో చైతన్యం పెంచారు.జీవితాన్ని పూర్తిగా బడుగుల పోరాటానికే అంకితం చేసిన పూలే దంపతులకు.. పిల్లలు లేరు. వితంతువుల కోసం ఏర్పాటు చేసిన సేవా కేంద్రం నుంచే ఓ శిశువును దత్తత తీసుకున్నారు. ఆ బాబు డాక్టర్ చదువు పూర్తి చేసి పూలే దంపతులు చూపిన మార్గంలోనే సమాజ సేవ చేశారు.

ఒంట్లో శక్తి ఉన్నంత వరకు పేదల సంక్షేమానికి పాటుపడిన మహాత్మా పూలే.. 1888 జూలైలో అనారోగ్యంతో మంచాన పడ్డారు. రెండేళ్ల తర్వాత.. ఆరోగ్యం విషమించడంతో.. 1890 నవంబర్ 28న కన్నుమూశారు.

# గడువు ఇచ్చినందుకు ధన్యవాదాలు

**– షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్**

**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన రియల్టర్స్**

ఎల్ఆర్ఎస్ రాయితీ గడువును పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుందనీ దీనివల్ల మరికొంత సమయం లబ్ధిదారులకు దొరుకుతుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రియాల్టర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను రియాల్టర్లు కలుసుకొని ఆయనను శాలువాతో సన్మానించారు. లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రుసుములో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ గడువు గత నెల 31తో ముగిసిందనీ దీంతో ఏప్రిల్ 30వ తేదీ వరకు గడువును ప్రభుత్వం పొడిగించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో మరో నెల రోజుల పాటు 25 శాతం రిబేట్ వర్తించనుందనీ ప్రభుత్వం దురదృష్టం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని గడువు పొడిగించడం లబ్ధి చేకూరడం మంచి విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలుసుకొని వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, రాజు గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి కబీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మంచిరేవుల అశోక్, మహమ్మద్ అజమాత్, ఖాలేద్ ఖాన్, దాస రమేష్, శ్రీనివాస్ చారి, శ్రీను, దర్శన్, యాదగిరి, పవన్ తదితరులు పాల్గొన్నారు



# గేమ్ ఛేంజర్‌గా హైస్పీడ్ ట్రైన్స్

**హైదరాబాద్ :** ముంబై–హైదరాబాద్ మధ్య హై–స్పీడ్ రైలు నడపాలనే ప్రతిపాదన మరో బ్రైట్ ఫ్యూచర్‌కు నాంది పలకనుంది. ముంబై–హైదరాబాద్ హై–స్పీడ్ రైలు ప్రాజెక్టుతో దేశ రవాణా వ్యవస్థలోనే విప్లవాత్మక మార్పు అవుతుంది. ఇటు ఐటీ రాజధాని మరోవైపు ఆర్థిక రాజధాని కలిస్తే ఆర్థికాభివృద్ధి మరో ఎత్తుకు ఎదుగుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఇందులో ఇప్పుడు మరో ప్రధాన నగరం కలపాలని భావిస్తున్నారు. దీన్ని ఇప్పటి వరకు ముంబై, హైదరాబాద్ మధ్య నడపాలని భావించారు. కానీ దీన్ని బెంగళూరుకు కూడా అనుసంధానించాలని చూస్తున్నారు. దీనికి మైసూరు–చెన్నై మధ్య ప్లాన్ చేసిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా కలపనున్నారు. ఇదే జరిగితే హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు మధ్య ప్రయాణ సమయం చాలా తగ్గిపోనుంది. ప్రస్తుతం ముంబై–అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణం జరుగుతోంది. అది ఒకసారి పూర్తి అయితే మిగతా ప్రాంతాలపై ఫోకస్ పెట్టనున్నారు. ఇంతలో మిగతా ప్రాంతాల మధ్య హైస్పీడ్ రైలు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేస్తున్నారు. అలా నిర్మించ తలపెట్టిన మార్గాల్లో హైదరాబాద్–ముంబై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై ఉన్నాయి. కేవలం ఇవే కాకుండా వీటి మధ్య కూడా అనుసంధానిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన కూడా కేంద్రం చేస్తోంది. హైదరాబాద్ ప్రస్తుతం ప్రయాణ సమయం 15 గంటలకుపైగానే ఉంది. ముంబై–హైదరాబాద్ మధ్య హై–స్పీడ్ రైలు నడిపినట్టు అయితే ఆ టైం చాలా వరకు తగ్గించ వచ్చు. ఎంతా అంటే... మూడున్నర గంటల్లోనే రాకపోకలు సాగించవచ్చు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లాలంటే వందే భారత్ లాంటి ట్రైన్‌లో 8 గంటలు పడుతుంది. హైస్పీడ్ ట్రైన్ అందుబాటులోకి వస్తే 2 గంటల్లోనే చేరుకోవచ్చు. హైదరాబాద్ టు చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు. ఈ నగరాల రాకపోకలకు 15 గంటల సమయం పడుతుంది. హైస్పీడ్ రైలులో అయితే రెండున్నర గంటల్లోనే వెళ్లి రావచ్చు. ప్రస్తుతం పరిశీలన దశలో ఉన్న ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే మాత్రం పది నుంచి పదిహేనేళ్లు పట్టవచ్చని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

ఈ అనుసంధానం జరిగితే దేశ మౌలిక వసతుల కల్పనలో గేమ్ ఛేంజర్ అవుతుందని అంటున్నారు. నేషనల్ హై–స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలో ప్రణాళిక దశలో ఉందీ హైదరాబాద్, ముంబై మధ్య హైస్పీడ్ రైలు ప్రాజెక్టు. ప్రస్తుతానికి ఉన్న అంచనాల ప్రకారం 767 కిలోమీటర్ల ముంబై–హైదరాబాద్ హై–స్పీడ్ రైలు కారిడార్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చ నడుస్తోంది. ముంబైని హైదరాబాద్‌తో 11 వ్యూహాత్మ స్టేషన్ల ద్వారా కలపనుంది. తొలి స్టేషన్ నవీ ముంబైలో ప్రారంభమై కొత్త నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, మెట్రో, ట్రాన్స్ హార్బర్ మీదుగా లోనావాలా, పూణే, దౌండ్, అక్లుజ్, పంధర్‌పూర్, సోలాపూర్, కలబురగి, జహీరాబాద్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకునేలా ప్లాన్ చేస్తున్నారు. జపాన్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ముంబై–అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. అది పూర్తి అయితే ఆ రెండు నగరాల మధ్య గంటకు 320 కి.మీ వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఇప్పుడు అనుకున్నట్టు నాలుగు నగరాల మధ్య హైస్పీడ్ ట్రైన్ కారిడార్‌తో అనుసంధానం జరిగితే వాణిజ్యం, పెట్టుబడి, వ్యాపార సహకారాన్ని మరింత బలోపేతం అవుతుంది. ప్రయాణ సమయం తగ్గడంతో వస్తువులు, సేవలు, మనుషులరాకపోకలు సజావుగా సాగుతాయి. ఈ నాలుగు రాష్ట్రాల మధ్య ఆర్థిక సమైక్యత పెరుగుతుంది.

కోట్ల మంది ప్రయాణికులకు రవాణా సదుపాయాన్ని వేగవంతం, సౌకర్యవంతం చేస్తుంది. ఇది టూరిజాన్ని కూడా అభివృద్ధి చేస్తుంది. ప్రపంచ స్థాయిలో ఇండియన్ రైల్వే నెట్‌వర్క్ శక్తి మరోసారి నిరూపితం అవతుంది. దేశ సామర్థ్యం రుజువుచేస్తుంది. రైలు మార్గం నిర్మాణంతో ఇంజనీర్లు నుంచి రోజువారి కూలీల వరకు లక్షల ఉద్యోగాలు లభిస్తాయి. ఉపాధి పెరుగుతుంది. కనెక్టివిటీని పెంచడం ద్వారా ఆర్థికవృద్ధి దూసుకెళ్లనుంది. స్టేషన్ ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ప్రగతికి బాటలు పడతాయి. కొత్త వ్యాపారాలు, పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు అభివృద్ధి చెందుతాయి. సాధారణ రైళ్లు, మిగతా రవాణా వ్యవస్థలపై భారం తగ్గనుంది. లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచవచ్చు. ఈ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై ప్రభావం పడుతుందనే ఆందోళన ఉండనే ఉంది. ఈ కారిడార్‌కు చాలా భూములు కావాల్సి ఉంటుంది. అందుకు ప్రజలను ఒప్పించాలి. చెట్లు కొండలు, గుట్టలు తొలగించాల్సి ఉంటుంది. ఇది నిర్మాణం పూర్తి అయిన తర్వాత చాలా వరకు కర్బన ఉద్గారాలు తగ్గే అవకాశం ఉంది. ఈ ట్రైన్ అందుబాటులోకి వస్తే కార్లు, విమానాలు రైళ్ల వాడకం తగ్గిపోతుంది. దీంతో కాలుష్య ప్రభావం ఉండదనే వాదన బలంగా వినిపిస్తుంది. ఇలా గంటల్లో జర్నీ చేసినట్టు అయితే ఆయా నగరాలపై జనాభా ఒత్తిడి తగ్గుతుంది. ప్రయాణం ఎక్కవగా ఉండటంతో పని చేసిన చోటే కార్మికులు, ఉద్యోగాలు, ఇతర ప్రజలు ఉండటానికి మొగ్గు చూపుతున్నారు. వారికి ఇష్టం లేకున్నా సరే అక్కడే ఉండాల్సి వస్తోంది. ఇప్పుడు గంటల్లోనే ప్రధాన నగరాల మధ్య ప్రయాణం చేసే వీలు కలిగితే వాళ్లకు నచ్చిన చోట ఉంటారు. దీంతో మెగాసిటీల్లో జనసాంద్రత తగ్గుతుంది. చిన్న పట్టణాల్లో ఉండేందుకు ఆసక్తి చూపిస్తారు. హై–స్పీడ్ రైలు ప్రాజెక్టులు చాలా ఖర్చుతో కూడుతున్న వి. ఇప్పుడు నిర్మితమవుతున్న ముంబై–అహ్మదాబాద్ కారిడార్ 1.1 లక్షల కోట్ల అంచనాలతో సిద్ధం చేస్తున్నారు. ఇందులో ఎక్కువ నిధులను జపాన్ సమకూరుస్తుంది. ఇప్పుడ ప్రతిపాదిత కారిడార్‌లకు కూడా అంతకు మించి ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే ఇక్కడ ప్రభుత్వ నిధులు, ప్రైవేట్ పెట్టుబడి, బహుశా అంతర్జాతీయ రుణాలతో బ్యాలెన్స్ చేయాలి. ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త పడాలి.

# కరీంనగర్‌లో కార్పొరేషన్ వర్సెస్ ఇరిగేషన్

**కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖ ద్వారం....పట్టణ ప్రారంభ ప్రాంతం....8వ డివిజన్ అల్గునూరు పరిధిలోని శివారు ప్రాంతం.... కరీంనగర్– హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం... మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు కూత వేటు దూరం... ఇన్ని అడ్రస్సులు చెప్పిన ఆ కాలనీలను కనుక్కోలేని పరిస్థితి... ఎందుకంటే... ఆ కాలనీలకు 40ఏళ్లుగా గుర్తింపు లేదు... కనీసం ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గుర్తిస్తూ ఓ బోర్డు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి... ప్రస్తుతం ఈ ప్రాంతాలన్నీ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నాయి.అది కూడా కరీంనగర్ కు స్వాగతం చెప్పే మొట్టమొదటి కాలనీల సమస్యలపై ప్రత్యేక కథనం...ఒకప్పుడు ఎల్ ఎం డి కాలనీకి అనుబంధంగా ఇక్కడ శ్రీ వెంకటేశ్వర కాలనీ , హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఏర్పడ్డాయి.. ఇక్కడి ప్రాంతంలో ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు, వ్యవసాయదారులు, మత్స్యకారులు ఉన్నారు. ఈ ప్రాంతానికి సమీపంలోనే ఎస్ ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెం టర్, మానసిక వికలాంగుల పాఠశాల, బీసీ రెసిడెన్షియల్ హాస్టల్, మహిళా ప్రాంగణం లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామ సాయి దేవాలయం లాంటివి ఉన్నా యి.ఇక్కడి ప్రాంత రహదారులన్నీ ఇరిగేషన్ భూములతో కనెక్ట్ అయ్యి ఉన్నాయి. రహదారుల అభివృద్ధి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చూసుకుంటుందని ఎవరికి వారే అనుకొని దాదాపు 40 ఏళ్లుగా ఇక్కడి ప్రాంత రహదారుల అభివృద్ధిని మరిచిపోయారు. ఇంతటి ముఖ్యమైన ప్రాంతంలో నివసిస్తున్న కాలనీ ప్రజలు రోడ్ల విషయంలో, ఇతరసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.

కాలనీలో సరైన రోడ్లు , మురికి కాలువలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు అలుగునూరు గ్రామపంచాయతీలో అదే కష్టాలు.. నేడు నగరపాలక సంస్థలో ఉన్న అవే కష్టాలు... అసలు ఈ కాలనీలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు.. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి, అనునిత్యం బిజీగా ఉండే ఈ ప్రాం తం నేడు అనేక సమస్యలతో కుట్టుమిట్టాడుతుంది. ప్రస్తుతం కాలనీ ప్రధాన రహదారి కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి, రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిపోయింది.

వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడు తున్నారు. ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని ఐదేండ్లుగా ప్రజా ప్రతినిధులకు, అధికా రులకు అక్కడి కాలనీవాసులు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి చర్యలు తీసుకోకపోవడంతో, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర సోమవారం రోజున జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు .ప్రస్తుతం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఉండడంతో భవి ష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి రోడ్డును రెండు వరుసలతో , సెం ట్రల్ లైటింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని , ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు , చెట్లను తొలగించి , మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని చిందం నరసయ్య, కళ్యాణ్ చంద్ర ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

## కార్యదీక్షతో సీతారాముల కల్యాణోత్సవాన్ని

# విజయవంతం చేయండి

- కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- జేసీ అదితిసింగ్ తోకలిసి కల్యాణ వేదిక వద్ద విధుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష, శిక్షణా కార్యక్రమం






**బద్వేలు** ప్రతి ఒక్కరూ కార్యదీక్షతో విధులు నిర్వర్తించి, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.జేసీ అదితిసింగ్ సింగ్ తో కలిసి శ్రీ కోదండరామస్వామివారి కల్యాణోత్సవ విధుల నిర్వహణపై సంబందిత లైజన్ అధికారులకు ఒక్కరోజు శిక్షణలో భాగంగా వారికి కేటాయించిన అంశాల్లో పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు.కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 121 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 క్యూయేస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశామన్నారు.కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టామన్నారు. నడిచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 ప్రాంతాలలో ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో పానకం, మజ్జిగ, చలివేంద్రం, వాటర్ కూలర్లు, పోలీస్, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీ కోదండరామస్వామివారి ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు భక్తులు చల్లని వాతావరణంలో నడిచేందుకు వీలుగా నీటి పిచకారి యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని వీక్షించేలా 21 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది భక్తుల సౌలభ్యం కొరకు అత్యాధునిక టెక్నాలజితో స్క్రీన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయం, కల్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో 38 వివిధ దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు, భక్తులు సులువుగా గుర్తించేదెలా టీటీడీ వారితో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రత్యేక సదుపాయాలను.. ఒక క్రమపద్ధతి ప్రకారం కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులు సద్వినియోగం చేసుకునేలా చూసుకోవాల్సిన బాధ్యత.. లైజన్ అధికారులదే అని జిల్లా కలెక్టర్. అధికారులకు సూచించారు.ఎక్కడా కూడా ఎటువంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సామర్ధవంతంగా పూర్తి చేయాలన్నారు. సంఘటనలు జరుగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, పలువురు ఎస్డీసీలు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమూల్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి పొన్నం




**ఆహ్మదాబాద్** గుజరాత్ లోని అమూల్ డెయిరీ ప్రధాన కార్యాలయాన్ని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గురువారం సందర్శించారు. శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ ,అమూల్ డెయిరీ వ్యవస్థకులు త్రిభువన్ వందాస్ కె పటేల్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అమూల్ ఉత్పత్తి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.. వర్గీస్ కురియన్ విడియో గ్రఫిని వీక్షించారు..

## శ్రీ సీతారాముల కల్యాణోత్సవ ముందస్తు భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి





**బద్వేలు** కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 11 వ తేదీ న జిల్లాకు రానున్న నేపద్యంలో ఒంటిమిట్టలో ముందస్తు భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.ఎస్పి అశోక్ కుమార్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఒంటిమిట్టలో అన్ని ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బసచేయనున్న టీటీడీ అతిథి గృహాన్ని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం శ్రీరాముని ఆలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొను ప్రాంతాల కార్యక్రమాలను పరిశీలించారు.అనంతరం ఆలయ రంగ మండపం, అంతరాలయాలను పరిశీలించారు. అనంతరం కళ్యాణ మహోత్సవం జరిగే ప్రాంతంలోని మండపాన్ని, వివిఐపి గ్యాలరీలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలను జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.....ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం పురస్కరించుకుని.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు జిల్లాలో పర్యటించనున్నారన్నారు.భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కడప ఎయిర్ పోర్టు, ఒంటిమిట్ట టీడీపీ అతిథి గృహం వద్ద ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కళ్యాణ మహోత్సవానికి దాదాపుగా 70వేలు మంది భక్తులు రానున్నట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం జరిగే ప్రాంగణంను దాదాపుగా 147 క్లస్టర్లు ఏర్పాటు చేసి ఒక్కొ క్లస్టర్లో 500 మంది భక్తులు కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమాచారంలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు పక్కాగా ఉండేలా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు. అలాగే ఎమర్జెన్సీ టీం అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు.అలాగే దాదాపు 2500 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సీసీ కెమెరాలు డ్రోన్ ల ద్వారా నిఘ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఉన్న వారందరూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఎల్ ఇంచార్జీ అడిషనల్ ఎస్పి రమణ,టిటిడి జేఈవో వీరబ్రహ్మం,ఏఆర్ అడిషనల్ ఎస్పి రామయ్య,అడిషనల్ ఎస్పి ప్రకాష్ బాబు,కడప ఆర్డిఓ జాన్ ఇర్విన్ , జమ్మలమడుగు ఆర్డిఓ చంద్ర మోహన్,డీఎస్పీ రాజ్ కుమార్ ,రెవెన్యూ, అగ్గిమాపక, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.యంత్రం కళ్యాణ వేదిక వద్ద మరో సారి ఏర్పాట్లపై జేసీ అదితి సింగ్ తో కలిసి జిల్లా ఆయా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ డ్రిల్ కు సంబంధించి అధికారులకు తగు సూచనలు చేశారు.అగ్నిమాపక, వైద్య ఆరోగ్య,రెవెన్యూ,పోలీస్ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సెక్టార్ అధికారులను ఆదేశించారు.గ్యాలరీలు,జనరేటర్ ఏర్పాటు చేసిన ప్రాంతం,కంట్రోల్ రూమ్స్, వీఐపీ ఎంట్రీ మార్గాలను, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.ఐఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్, కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నాగరాజు, జిల్లా అగ్నిమాపక ధర్మారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణానికి

# పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- 2 వేల మంది కి పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు ...
- బందోబస్తు విధుల్లో నలుగురు అదనపు ఎస్.పిలు, 25 మంది డి.ఎస్.పి లు, 73 మంది సి.ఐ లు, 177 - మంది ఎస్.ఐ లు, 1700 మంది పోలీసు సిబ్బంది
- భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్

**బద్వేలు** కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 11న శుక్రవారం నిర్వహించనున్న సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. రెండు వేలకు మంది పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బందోబస్తు విధుల్లో నలుగురు అదనపు ఎస్.పిలు, 25 మంది డి.ఎస్.పి లు, 73 మంది సి.ఐ లు, 177 మంది ఎస్.ఐ లు, 1700 మంది పోలీసు సిబ్బంది ఉంటారని ఎస్.పి తెలిపారు. బుధవారం కడప నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్.పి బందోబస్తు విధుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ఏ.ఆర్ సిబ్బందికి బందోబస్తు ప్రణాళిక పై దిశా నిర్దేశం చేశారు. శ్రీ సీతారాముల కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో పకడ్బంది భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. శ్రీ కోదండ రామాలయం, కళ్యాణ వేదిక, పార్కింగ్, టి.టి.డి గెస్ట్ హౌస్ తదితర ప్రాంతాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. గ్యాలరీ, వి.వి.ఐ.పి ప్రవేశ మార్గం, వి.ఐ.పి ప్రవేశ మార్గం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తత తో ఉండాలన్నారు. బాంబు డిస్పోజల్ టీమ్, స్పెషల్ పార్టీ సిబ్బందికి జిల్లా ఎస్.పి గారు పలు సూచనలు చేశారు. సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. వేసవి నేపథ్యంలో ఎండ వేడిమి నుండి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షించేలా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , అదనపు ఎస్పీ (ఏ.ఆర్) బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాస రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్, శివరాముడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సబర్మతి నదిని పరిశీలించిన మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సీఎం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి



**అహ్మదాబాద్** మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సీఎం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్థానిక అధికారుల తో కలిసి సబర్మతి నదిని పరిశీలించారు. సబర్మతి మాదిరి మూసి అభివృద్ధి కి చేసే అంశాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పార్టీలకు అతీతంగా జీహెచ్ఎంసీ మేయర్, హైదరాబాద్ లో ఉన్న 150 మంది కార్పొరేటర్లు సబర్మతి స్టడీ టూర్ చేస్ఆరిని అన్నారు. సబర్మతి నది మాదిరి ముసి పునరాభివృద్ధికి ఫేజ్ -1 కింద బాపు ఘాట్ వరకు చేసే అభివృద్ధి పై స్టడీ టూర్ ద్వారా జిహెచ్ఎంసి బృందం పరిశీలించనుంది.

# యాదాద్రి జిల్లాలో ఇస్రో పరికరాల తయారీ

- తిరువంతనాపురంకు రాకెట్ ముడి సరుకుల రవాణా
- స్పేస్ సెంటర్కు ఎకోథెర్మ్ ఫినోలిక్ ఫోం ప్యాడ్ల తరలింపు
- వర్చువల్ ప్రారంభించిన వీఎస్ఎస్సీ డైరెక్టర్

**యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి జీఎస్ఎల్వీ రాకెట్లో విని యోగించేందుకు అవసరమైన 'ఎకోథెర్మ్ ఫినోలిక్ ఫోమ్ ప్యాడ్లు బీబీనగర్ మండలం నుంచి తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్సీ)కు తరలించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) త్వరలో ప్రయోగించనున్న జీఎస్ఎల్వీ రాకెట్ లో వీటిని వినియోగించనున్నారు. బీబీనగర్ మండలంలోని జెమ్మిలాపేట్ లోని వీఎన్డిసెల్ ప్లాస్ట్ కంపెనీలో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్ విధానంలో వీఎ స్ఎస్సి డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్ ఫ్లాగ్ ఆఫ్ చేశారు. తిరువనంతపురంలోని వీఎస్ఎస్సీ నుంచి శాస్త్రవేత్తలు డాక్టర్ ఏఎం. నల్ల పెరుమాల్, డాక్టర్ సురేష్ కుమార్ తోపాటు మొత్తం 13 మంది వర్చువల్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇస్రోతో ఒప్పందం మేరకు ఒక రాకెట్ కు వినియోగించనున్న 365 'ఏకో థెర్మ్ ఫినోలిక్ ఫోమ్ ప్యాడ్లను కంటైనర్ల ద్వారా తరలించారు. ఈ సందర్భంగా వీఎన్డీ సెల్ స్టార్ట్ కంపెనీ డైరెక్టర్లు డి.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్.సుఖ్వన్ రెడ్డి, కే.ఎస్.చౌదరి పూజలు నిర్వహించారు.

# పాపం.. గంగరాజు...

## – ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

**అనంతపురం :** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం? డ్యూయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

## పీ4 పథకంతో

# కుటుంబాల దత్తత

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ధి జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతటఅదే విస్తృతంగా డెవెలప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ధి పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# రోజా సీక్రెట్ మీటింగ్‌పై రచ్చ

## – రెండు పార్టీల్లోనూ ప్రచారం

**తిరుపతి :** ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ ఫీస్. పాలిటిక్స్‌లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికిపైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా ఆ రోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ, ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు.అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్‌లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచ్చు బిగిసింది. పెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్‌కు గురి చేస్తోందని అంటున్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో, అటు వైసీపీలో కలకలం రేపుతోంది. రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్ అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఓ మంత్రితో రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకోవడానికేనా? ఆ మంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబాబు, లోకేశ్‌లు ఒప్పుకుంటారా?లోకేశ్ రెడ్‌బుక్ టాప్‌లిస్ట్‌లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతున్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు.. అటు వైసీపీ నేతలు కూడా రోజా తీరుపై ఫైర్ అవుతున్నారు. ఓ వైపు అధికార పార్టీపై తమ అధినేత తీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావేశాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా సరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిపడుతున్నారు. ఎవరు ఏమనుకుంటున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. అక్రమ కేసులకు భయపడబోమని ప్రెస్‌మీట్‌లలో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే? మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోగించి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

# ఒంటిమిట్ట రాముడి కళ్యాణానికి అంతా సిద్ధం

**కడప :** కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి తరలివచ్చే భక్తులకోసం లడ్డూలు సిద్ధం చేస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఏప్రిల్ 6న ప్రారంభమైన శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. రామచంద్రుడి కల్యాణాన్ని చూసి తరించేందుకు భారీగా భక్తులు తరలివస్తారు. ఈ కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు తిరుమల లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది టీటీడీ. ఈ మేరకు తిరుమలలోని శ్రీవారి సేవాసదన్–2లో ఏప్రిల్ 09 బుధవారం రోజు శ్రీవారి సేవకుల సాయంతో లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తిరుమలేశుడి సేవకులు 70 వేల లడ్డూలు ప్యాకింగ్ చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం కోదండరాముడు నవనీత కృష్ణాలంకారంలో ముగ్ధ మనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7:30కు మొదలైన స్వామివారి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. భక్త జన బృందాల చెక్క భజనలు, కోలాటాలతో మధ్య భక్తుల కీర్తనలు అందుకుంటూ స్వామివారు ముందుకు సాగారు. అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించి భక్తులు కోదండరాముడి కృపకు పాత్రులయ్యారు. కృష్ణుడి అలంకారంలో ఉన్నందున రామచంద్రుడు వెన్న కుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఏటా నవమి రోజు మధ్యాహ్నం నిర్వహించే కల్యాణం తాను చూడలేకపోతున్నానని బాధపడిన చంద్రుడికి శ్రీరాముడు మాటిచ్చాడని.. అందుకే ఒంటిమిట్టలో పున్నమి కాంతుల్లో కల్యాణం జరుగుతుందని కథనం.చంద్రవంశానికి చెందిన విజయనగరరాజులు తమ కులదైవానికి తృప్తికలిగేలా రాత్రిపేట కల్యాణం జరిపించే ఆచారాన్ని అనుసరిస్తున్నారని మరో కథనం. కారణాలు ఏమైనా కానీ ఇతర వైష్ణవ ఆలయాలకు భిన్నంగా ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణ వేడుక పున్నమి కాంతుల్లో జరగడం ప్రత్యేకం. సీతారామలక్ష్మణులు వనవాసానికి వెళ్లే దారిలో జాంబవంతుడు ఎదురయ్యాడు. అప్పటికి ఇంకా హనుమంతుడిని కలవలేదు రాముడు. మార్గ మధ్యలో ఓ కొండపై ఆశ్రమం నిర్మించి రామతారక మంత్రాన్ని జపిస్తూ తపస్సు ఆచరిస్తూ కనిపించాడు జాంబవంతుడు. ఆ ఎదురుగా ఉన్న మరో గుట్టపై నుంచి కనిపించి వరాలు ప్రసాదించాడు శ్రీరాముడు. అప్పుడు రామభక్తితో సీతారామలక్ష్మణ మూర్తులను ఒకే శిలపై మలిచి ఇక్కడ ప్రతిష్ఠించాడు జాంబవంతుడు. ఎందుకే ఈ ప్రాంతాన్ని ఏకశిలా నగరం అని కూడా పిలుస్తారు. అందుకే ప్రతి రామాలయంలో ఉండే ఆంజనేయుడు ఇక్కడ కనిపించడు. ఈ క్షేత్రంలోనే పోతన భాగవతాన్ని అనువదించాడని చెబుతారు.ఇంకో కథనం ప్రకారం ఒంటిమిట్ట 1340లో అరణ్య ప్రాంతంగా ఉండేది. అక్కడ కేవలం మృకుండ మహర్షి ఆశ్రమం మాత్రమే ఉండేది. అక్కడికి వచ్చిన రాజా కంపరాయులుకు బోయ నాయకులైన ఒంటడు?మిట్టడు ఇద్దరూ అక్కడున్న రామతీర్థంలో నీటిని ఇచ్చి దాహం తీర్చారు. ఆ తర్వాత ఉపచారాలు చేశారు. అప్పటికే శిథిలమైన ఆ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అలా వారి కోరిక మేరకు రాజా కంపరాయలు ఆలయ అభివృద్ధితో పాటూ చెరువు నిర్మాణం కూడా తలపెట్టారు. ఆ బాధ్యతను ఒంటడు, మిట్టడుకి అప్పగించారు. వారిద్వారా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడంతో ఒంటిమిట్ట అనే పేరొచ్చిందని కూడా చెబుతారు.

# అమరావతి 2 హైదరాబాద్.. 4 అవర్స్

**విజయవాడ :** ఏపీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గతానికి భిన్నంగా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో పెండింగ్లో ఉన్న అంశాలకు పరిష్కార మార్గం చూపుతోంది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాలకు రూపకల్పన జరుగుతోంది. తాజాగా ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ దూరం తగ్గనుంది. దాదాపు నాలుగు గంటల వ్యవధిలోనే గమ్యానికి చేరుకునే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన జరిగి దాదాపు 11 సంవత్సరాలు అవుతోంది. గతంలో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా రకాల విభజన సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటన్నింటికీ ఇప్పుడు మోక్షం కల్పిస్తోంది ఎన్డీఏ ప్రభుత్వం..రాష్ట్ర విభజనసమయంలో చాలా రకాల అంశాలు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా రవాణాకు సంబంధించి ప్రాజెక్టులు మంజూరుకు నిర్ణయించారు. కానీ వాటి విషయంలో ఎటువంటి కదలిక లేకపోయింది. అయితే ఇప్పుడు అమరావతి– హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కి పచ్చ జెండా ఊపింది కేంద్రం. ఈ మేరకు డిపిఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హోం శాఖను ఆదేశించింది. అదేవిధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైంది. బిపిఆర్ కార్యరూపం దాల్చితే.. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణం కేవలం నాలుగు గంటలు మాత్రమే.అమరావతి రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. ఇప్పటికే బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. మరోవైపు రోడ్డు కం రైల్వే ప్రాజెక్టులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వస్తోంది. ముఖ్యంగా రాజధానిని అనుసంధానం చేస్తూ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేంద్రం. మరోవైపు ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించింది. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు క్యారిడార్ల ఏర్పాటును రైల్వే శాఖ పరిశీలించనుంది. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పెట్రోలియం రంగంలో అవకాశాలు వినియోగించుకోవడంలో ఏపీ ముందంజలో ఉందని కేంద్రం చెబుతోంది.. గతంలో రెండు సార్లు ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. 2014లో తొలిసారిగా ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి రాగా.. టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఏపీలో అధికారంలో ఉంది కూడా. అయితే రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అప్పట్లో కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. 2019లో మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చారు. అయితే అప్పట్లో జగన్ ఏపీలో అధికారంలోకి రాగలిగారు. అప్పుడు కూడా రాష్ట్రానికి కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు టిడిపి సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చింది ఎన్డీఏ. ఏపీకి ఎనలేని ప్రాధాన్యం ఇస్తుండడం ఇప్పుడు విశేషం.

### – కీలక రైల్వే ప్రాజెక్టుకు ఆమోదం

ఏపీ, తమిళనాడు మధ్య ముఖ్యమైన రైల్వేలైన్‌కు సంబంధించి కీలక ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ. 1,332 కోట్లతో తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు ఓకే చెప్పింది. రాయలసీమలో ముఖ్యంగా తిరుపతి నుంచి పాకాల చాలా ముఖ్యమైన రైల్వే లైన్‌గా మారిపోయింది. ఇప్పటికీ అక్కడ సింగిల్ లైన్ ట్రాక్ మాత్రమే ఉండడంతో రవాణాపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు. అలాగే ఎక్కువ రైళ్లను నడపడానికి కూడా సింగిల్ ట్రాక్ అనేది ఇబ్బందికరంగా మారింది. అలాగే పాకాల నుంచి కాట్పాడి వెళ్లే లైన్ పరిస్థితి అంతే. ప్రజారవాణా మాత్రమే కాకుండా సరుకు రవాణాకు కూడా ఇది చాలా ముఖ్యమైన లైన్. ఇప్పుడు తిరుపతి నుంచి పాకాల మీదుగా కాట్పాడి వరకు రైల్వే లైన్ డబ్బింగ్ చేయబోతున్నారు. దీనితో ఆ మార్గంలో రైల్వే రవాణాకు సంబంధించిన కష్టాలు తీరబోతున్నాయితిరుపతి నుంచి కాట్పాడి వరకూ డబ్లింగ్ పనులకు ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి మోదీ, రైల్వే మంత్రి వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తూ, రైలు–రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు కేంద్రప్రభుత్వం కీలక అడుగు వేసిందనీ తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే లైన్‌ను డబుల్ ట్రాక్‌గా అభివృద్ధి చేసేందుకు రూ. 1,332 కోట్లతో ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం చాలా సంతోషాన్ని కలిగించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారుఈ లైన్ డబ్లింగ్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత వేగవంతం, సౌకర్యవంతం కానుందని చెప్పిన మంత్రి అభిప్రాయపడ్డారు. విద్యా, వైద్య అవసరాల కోసం వెల్లూరుకు వెళ్లే ప్రయాణికులకు కూడా గొప్ప వరం కానుందని అన్నారు. ఏడాదికి 4 మిలియన్ టన్నుల వరకూ సరుకు రవాణా చేయడానికి ఈ రైల్వే ప్రాజెక్ట్ తోడ్పడనుంది. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ సిమెంట్, స్టీల్ రంగాలకు మరింత చేయూతనివ్వబోతుందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే పలు ప్రాంతీయ అభివృద్ధి పనులు వేగం పుంచుకుంటాయని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు డబుల్ ఇంజన్ పాలన విజయాన్ని ప్రతిబింబిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

# కొత్త డీజీపీ ఎవరు...

**విజయవాడ :** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఒకవైపు పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్తూనే కీలక నియామకాలు చేపడుతోంది. అందులో భాగంగా త్వరలో రాష్ట్రానికి కొత్త డీజీపీని నియమించనుంది. అందుకు సంబంధించి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత డిజిపి గా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ యాడాది ఆగస్టు 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త డిజిపి ఎవరన్న చర్చ తెరమీదకి వస్తోంది. డీజీపీగా చాలామంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు మేరకు మాత్రమే డిజిపి ఎంపిక ఉంటుంది. ఓ 12 మంది సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు డీజీపీ పోస్ట్ కోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.సీనియర్ ఐపీఎస్ అధికారులను డీజీపీలుగా ఎంపిక చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాబితాలో మాదిరెడ్డి ప్రతాప్ ఉన్నారు. ఆయన 1991 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆ తరువాత స్థానంలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. ఆయన 1992 బ్యాచ్ కు చెందిన అధికారి. అటు తరువాత రాజేంద్రనాథ్ రెడ్డి తో పాటు నలిని ప్రభాత్ కూడా ఉన్నారు. 1993 బ్యాచ్ కు చెందిన అధికారులు సైతం డీజీపీ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్, పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యానార్, బాలసుబ్రమణ్యం, కృపా నందు త్రిపాటి ఉన్నారు. ఇందులో ఒకరికి డిజిపి పోస్ట్ ఖాయం.హరీష్ కుమార్ గుప్తా డిజిపి గా కొనసాగింపు ఉండదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అందుకే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ 12 మందితో కూడిన సీనియర్ అధికారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది.

అయితే కేవలం ముగ్గురు పేర్లనే ప్రతిపాదించనుంది. అందులో ఒక్కరిని కేంద్రం ఎంపిక చేయనుంది. వారే ఈ రాష్ట్రానికి కొత్త డిజిపి. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చింది అన్న విమర్శ ఉంది. ఎక్కడో జాబితాలో 12వ పేరుగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని తెచ్చి సుదీర్ఘకాలం డిజిపిగా బాధ్యతలు అప్పగించింది.అయితే చంద్రబాబు సర్కార్ మాత్రం మాదిరెడ్డి ప్రతాప్ పేరును పరిగణలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. సమర్థవంతమైన అధికారిగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. మాదిరెడ్డి ప్రతాప్ విషయంలో సీఎం చంద్రబాబు సైతం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# ఇంటర్‌లో ఎంబైపీసీ..

**విజయవాడ :** టెన్త్ పూర్తిచేసుకొని ఇంటర్మీడియట్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇంటర్ లో ఎంపీసీ, బైసీపీ, సీఈసీ వంటి కోర్సులు ఇప్పటి వరకు ఏపీలో అందుబాటులో ఉన్నాయి. కానీ, ఈ విద్యా సంవత్సరం (2025–26) నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను ప్రభుత్వం తీసుకొచ్చింది.పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థుల్లో సైన్స్, మెడిసిన్ పై ఆసక్తి ఉన్నవాళ్లు బైసీపీ గ్రూపును, గణితం, ఇంజనీరింగ్ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంపీసీ గ్రూపును ఎంచుకుంటుంటారు. మ్యాథ్స్, బయాలజీ కలిపి చదవాలనుకుంటే అందుకు సంబంధించిన గ్రూపు ఎక్కువగా కాలేజీల్లో అందుబాటులో ఉండేది కాదు. దీంతో విద్యార్థులు ఎక్కువగా బైసీపీ, ఎంపీసీ గ్రూపుల్లోనే చేరుతూ ఇంటర్ తరువాత ఆ గ్రూపులకు సంబంధించిన విభాగాల్లోకి వెళ్తుంటారు. కానీ, సైన్స్ తోపాటు మ్యాథ్స్ పై ఆసక్తి ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీలో కొత్తగా ఎంబైసీపీ గ్రూపును అందుబాటులోకి తెచ్చింది.ప్రస్తుతం ఎంపీసీ చదివితే.. ఇంటర్ తర్వాత దానికి తగ్గట్టుగా ఇంజినీరింగ్ వంటి కెరీర్ అవకాశాలే ఎంచుకునే వీలుంది. బైపీసీ చదివితే వైద్యం, ఫార్మసీ వంటి రంగాలవైపు వెళ్లవచ్చు.

ఎంబైపీసీ చదివితే విద్యార్థులు గణితం, జీవశాస్త్రం రెండింటిలోనూ పట్టు పెంచుకుంటే ఇంటర్ తరువాత వారికి నచ్చిన విధంగా కెరీర్ ను మల్చుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.ఎంబైపీసీ (మ్యాథ్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమెస్ట్రీ) గ్రూపును ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు వర్తింపజేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. విద్యార్థులకు ఇంటర్ తరువాత వారికి నచ్చి విధంగా కెరీర్ అవకాశాలను మెరుగుపర్చేందుకు ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఏపీ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృతికా శుక్లా తెలిపారు. ఇంటర్ లో ఎంబైపీసీ గ్రూపు తీసుకోవటం ద్వారా జేఈఈ లేదా నీట్ లలో ఏదో ఒకటి.. లేదంటే రెండూ రాయొచ్చునని.. తద్వారా విద్యార్థులు ఇంటర్ తరువాత వారికి ఆసక్తికి తగ్గట్టుగా కెరీర్ మలచుకోవచ్చునని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.అయితే, ఎంబైపీసీ గ్రూపును అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఎన్ని కాలేజీల్లో ఈ గ్రూపును అమలు చేస్తారనేది స్పష్టత లేదని, అందుకు తగిన విధంగా ఫ్యాకల్టీలను సమకూర్చడం కూడా ముఖ్యమని.. లేదంటే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు విద్యావేత్తలను అభిప్రాయ పడుతున్నారు

## సత్యవేడు పంచాయితీ

# తీరేదెన్నడూ..

**తిరుపతి :** చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గ టీడీపీ పంచాయితీ ఇప్పట్లో తేలేలా కనిపించడంలేదు. గతంలో వీడియోలతో అడ్డంగా బుక్ అయిన టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ అధిష్టానం బహిష్కరణ వేటు వేయడంతో?అక్కడ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందట. అయితే ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం ఇవాళో..రేపో తనపై విధించిన బహిష్కరణ వేటును ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.అందుకే పార్టీ కార్యక్రమాల్లో తనకు తానుగా పాల్గొంటున్నారన్న చర్చ జరుగుతోంది. కానీ పార్టీ క్యాడర్లో మాత్రం తీవ్ర అయోమయం కొనసాగుతోందట. ఎమ్మెల్యే ఆదిమూలం నాయకత్వంలో పనిచేయాలో, వద్దో ఎటూ తేల్చుకోలేక పార్టీ కేడర్ సతమతమవుతోందన్న టాక్ విన్పిస్తోంది. సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పంచాయితీ ఏంటో మీరే చూడండి.సీఎం చంద్రబాబు సొంత జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి గందరగోళంగా మారింది. పదేళ్ల తర్వాత మొన్నటి ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఓ మహిళతో వీడియోలో కనిపించి అడ్డంగా బుక్కయ్యారు. దీంతో నియోజకవర్గంలో వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన టిడిపి అధిష్టానం..ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.సత్యవేడు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున ఆదిమూలం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయనకు వైసిపి అధిష్టానం సత్యవేడు అసెంబ్లీ టికెట్ కాకుండా తిరుపతి ఎంపీ స్థానం కేటాయించడంతో ఆయన అలక బూనారు. తిరుపతి ఎంపీగా పోటీ చేయడం ఇష్టంలేక ఏకంగా పార్టీనే వదిలి టిడిపిలో చేరారు. టిడిపి నుంచి సత్యవేడు ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ వ్యవహారం తర్వాత సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. త్వరలోనే కొత్త ఇంచార్జిని నియమిస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించినా?ఇప్పటివరకు అది కార్యరూపం రూపం దాల్చలేదు. దీంతో ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియక సత్యవేడు తెలుగు తమ్ముళ్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.ఇదిలా ఉండే, పార్టీ వేటు తర్వాత కొద్దిరోజుల పాటు కేవలం ఇంటికే పరిమితం అయిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇప్పుడు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారట. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అడపాదడపా పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారట. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జిల్లాకు వచ్చిన ప్రతిసారి ఎయిర్ పోర్టులో వారిని కలుస్తున్నారని తెలుగు తమ్ముళ్లలో టాక్ విన్పిస్తోంది. త్వరలోనే తనపై విధించిన బహిష్కరణ వేటు ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.ఈ విషయంలో పార్టీ అధిష్టానంలో మాత్రం ఇంకా ఊగిసలాటే కనిపిస్తుందన్న వాదన విన్పిస్తోంది. ఎమ్మెల్యే ఆదిమూలంపై ఇంకా సస్పెన్షన్ వేటును కొనసాగిస్తూనే ఉంది.

ఈ వ్యవహారం ఇలా ఉంటే సత్యవేడు టిడిపి నేతలు మాత్రం ఇదెక్కడి తలనొప్పి అంటూ తలలు పట్టుకుంటున్నారంట. పనుల కోసం ఎమ్మెల్యే వద్దకు వెళ్లాలా, వద్దా అని తేల్చుకోలేకపోతున్నారని సమాచారం. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ను సైతం నియమించకపోవడంతో ఇక్కడ అంతా గందరగోళ వాతావరణమే కన్పిస్తోంది. ఎవరినో ఒకరిని ఇన్చార్జ్ గా అయినా వేయండి లేదా ఆదిమూలంపై సస్పెన్షన్ను ఎత్తివేయండి అంటూ సత్యవేడు తెలుగు తమ్ముళ్లు నిలదీస్తున్నారని సమాచారం.ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ నుంచి సస్పెండ్ కావడంతో బయట వ్యక్తుల అజమాయిషీ నియోజకవర్గంలో పెరిగిందని అక్కడి తెలుగు తమ్ముళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. గంగా ప్రసాద్ అనే సీనియర్ టిడిపి నేత పార్టీ తరపున నియోజకవర్గానికి పెద్దదిక్కుగా ఉంటున్నారట.

ఆయన కనుసన్నల్లోనే సత్యవేడు నియోకజవర్గానికి సంబంధించిన పార్టీ వ్యవహారాలన్నీ కొనసాగుతున్నాయట.ఆయన ద్వారా నియోజకవర్గ పార్టీ ఇంన్చార్జి పదవి దక్కించుకునేందుకు చాలామంది స్థానిక నేతలు ఆయన వద్దకు క్యూ కడుతున్నారని తెలుస్తోంది. అయితే నియోజకవర్గంలోనూ గంగా ప్రసాద్ కు వ్యతిరేకవర్గం కూడా తయారైందట. మొన్నటి ఎన్నికల ముందు వరకు సత్యవేడు టిడిపి ఇంన్చార్జిగా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే హేమలత సైతం ఇప్పుడు మళ్లీ ఇంన్చార్జి పదవిని ఆశిస్తున్నారన్న టాక్ నియోజకవర్గంలో కోడై కూస్తోందట. మొత్తం మీద సత్యవేడు నియోజకవర్గం విషయంలో ఆచితూచి వ్యవహరించాలని పార్టీ అధిష్టానం భావిస్తుండగా..లోకల్ కేడర్ మాత్రం ఈ తలనొప్పికి ఫుల్ స్టాప్ పడేదెప్పుడని ఎదురుచూస్తున్నారంట.



## హర్రర్ సినిమా షూటింగ్‌లో
# రష్మిక మందన్నా..
### - ఇంతకీ లొకేషన్ ఎక్కడో..?

కన్నడ సోయగం రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి తమ . హర్రర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆదిత్య సర్పోట్‌దర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆయుష్మాన్ ఖురానా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. కాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షూటింగ్ అప్‌డేట్ షేర్ చేసింది.'మరో రెండు రోజులు రాత్రిపూట షూటింగ్ ఉండబోతుంది.. కాబట్టి నేను పెట్టే పోస్టులు, స్టోరీలు కేవలం చంద్రుడి వెలుగులో, కెమెరా లైట్స్ మధ్య కానీ, నక్షత్రాల మధ్య నుంచి ఉండవచ్చు. (మన సిటీలో చూసేందుకు వీలుకానిది) ఒప్పుకుంటారా..?' అంటూ చంద్రుడి వెన్నెలలో తీసిన స్టిల్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. అయితే లొకేషన్ ఎక్కడనేది సస్పెన్స్‌లో పెట్టేసింది. ఇప్పుడీ స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. మొత్తానికి అప్‌డేట్స్ కోసం ఎదురుచూస్తున్న తన ఫాలోవర్లు, అభిమానుల్లో తాజా పోస్ట్‌తో జోష్ నింపుతోంది.ఇటీవలే ఛావా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది రష్మిక మందన్నా. ఈ భామ ప్రస్తుతం శేఖర్‌కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న కుబేరలో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ మూవీ జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతోపాటు రాహుల్ రవీంద్రన్ డైరెక్షన్‌లో ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రంలో నటిస్తోంది.

## పాపులర్ డైరెక్టర్‌తో వన్స్‌మోర్..
# ధనుష్ డీ 56 థీమ్ పోస్టర్ వైరల్



కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. శేఖర్‌కమ్ముల డైరెక్షన్‌లో నటిస్తోన్న కుబేర జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కాగా ఈ ఏడాది కుబేరతోపాటు ఇడ్లీ కడై, తేరే ఇష్క్ మే సినిమాలు కూడా ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇదిలా ఉంటే నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ తాజాగా మరో సినిమా ప్రకటించేసి అభిమానులు, మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాడు. ధనుష్ పాపులర్ ఫిల్మ్ మేకర్ మారి సెల్వరాజ్‌తో మరో సినిమా చేయబోతున్నాడు. ధనుష్ తన కొత్త ప్రాజెక్ట్ డీ 56 (వర్కింగ్ టైటిల్)ను ప్రకటించేశాడు. మూలాలు ఒక గొప్ప యుద్ధాన్ని ప్రారంభిస్తాయి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి హిస్టారికల్ యాక్షన్ బ్యాక్ డ్రాప్‌లో సినిమా ఉండబోతున్నట్టు థీమ్ పోస్టర్ ద్వారా చెప్పాడు ధనుష్. థీమ్ పోస్టర్‌లో ఖడ్గం, పుర్రెను చూడొచ్చు. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నాడు ధనుష్. ధనుష్-మారి సెల్వరాజ్ కాంబోలో వచ్చిన రూరల్ యాక్షన్ డ్రామా కర్ణన్ మంచి హిట్ టాక్ తెచ్చుకుంది. మరి ధనుష్-మారి సెల్వరాజ్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నారన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# బన్నీతో జోడీగా?



అగ్ర కథానాయిక సమంత నటనతో పాటు సినీనిర్మాణంపై దృష్టి పెడుతూ బిజీగా ఉంది. మరోవైపు సోషల్‌మీడియాలో కూడా యాక్టివ్‌గా మారింది. ఇటీవలే ఈ అమ్మడు 'ఎక్స్'లోకి రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సమంత స్వీయ నిర్మాణంలో రూపొందిస్తున్న 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నది. రెండేళ్లక్రితం వచ్చిన 'ఖుషీ' తర్వాత పెద్ద చిత్రాలు చేయలేదు సమంత. ఈ ఏడాది మాత్రం భారీ ప్రాజెక్ట్స్‌లో భాగమయ్యేందుకు సిద్ధమవుతున్నదని తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఇటీవల ప్రకటించిన అల్లు అర్జున్-అట్లీ పాన్ ఇండియా చిత్రంలో సమంత కథానాయికగా నటించే అవకాశముందని చెన్నై ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లకు చోటుంటుందట. మరో నాయికను బాలీవుడ్ నుంచి తీసుకుంటారని తెలుస్తున్నది. 'సన్నాఫ్ సత్యమూర్తి' సినిమాలో బన్నీతో జోడీగా నటించింది సమంత. ఆ తర్వాత 'పుష్ప'లో ప్రత్యేకగీతంలో ఆయనతో నర్తించింది. ఒకవేళ అట్లీ-బన్నీ ప్రాజెక్ట్‌లో సమంత నాయికగా ఖరారైతే ఇది వాళ్లిద్దరికి హ్యాట్రిక్ కాంబినేషన్ కానుంది. అయితే ఈ వార్తల్లో వాస్తవమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే అంటున్నారు.



## నేను వేరే పెళ్లి చేసుకోవాలని
# అనుకున్నా కాని..

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణూ దేశాయ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. నటిగా, నిర్మాతగా, దర్శకురాలిగా సత్తా చాటింది. పవన్ కళ్యాణ్ నుండి విడిపోయిన తర్వాత రేణూ తన పిల్లలని చూసుకుంటూ కాలంగ గడుపుతుంది. ఈ మధ్య టైగర్ నాగేశ్వరరావు అనే సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా హిట్ కాకపోవడంతో సైలెంట్ అయింది. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రేణూ దేశాయ్ అప్పుడప్పుడు పలు ఇంట్రెస్టింగ్ విషయాలని షేర్ చేస్తూ వార్తలలో నిలుస్తుంటుంది. పవన్ నుండి విడిపోయాక రేణూ దేశాయ్ మళ్లీ పెళ్లి చేసుకోలేదు.అప్పట్లో తాను ఎవరినో పెళ్లి చేసుకుంటుందని, ఎంగేజ్‌మెంట్ కూడా అయిపోయిందని వార్తలు వచ్చాయి. కాని రేణూ మాత్రం ఇప్పటికీ సింగిల్‌గానే ఉంది. తాజాగా తన రిలేషన్ గురించి మాట్లాడుతూ.. అప్పట్లో నేను అరేంజ్డ్ నిశ్చితార్థం చేసుకోవాలి, వేరే రిలేషన్ షిప్‌లోకి వెళ్లాలి అని అనుకున్నాను. అయితే పెళ్లి చేసుకుంటే పిల్లలకి సరైన న్యాయం చేయలేనేమో అని ఆగాను. ఇప్పుడు పిల్లలు ఎదుగుతున్నారు. నేను వేరే జీవితం మొదలు పెడితే వారికి పూర్తి సమయం కేటాయించలేను. అందుకే వేరే రిలేషన్‌లోకి వెళ్లలేదు.ఆద్యకి 18 ఏళ్ళు దాటాక తనంతట తాను అన్ని పనులు చేసుకునే స్థాయికి వచ్చాక, తాను బిజీ అయ్యాక పెళ్లి గురించి ఆలోచిస్తానంటూ రేణూ కామెంట్ చేసింది.అంటే భవిష్యత్తులో రేణు దేశాయ్ రెండో పెళ్లి చేసుకొనే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. ఇక అకీరా నందన్ వెండితెర ఎంట్రీ గురించి కూడా రేణూ దేశాయ్ మాట్లాడింది. అకిరాని రామ్ చరణ్ లాంచ్ చేస్తున్నాడని వస్తున్న వార్తలు అవాస్తవం. నాకు కూడా అలాంటి చాలా ఆర్టికల్స్ వస్తాయి. అవి అకిరాకి పంపుతాను. నాకెందుకు పంపుతావు ఇలాంటివి అని ఇద్దరం నవ్వుకుంటాం. ఓజీ సినిమాలో అకిరా నటించట్లేదు. అకిరా యాక్టింగ్ చేస్తే నేనే అధికారికంగా చెప్తాను. అతనికి యాక్టింగ్ ఆలోచన వచ్చినా నేనే చెప్తాను. అప్పటిదాకా మీ వ్యూస్ కోసం అకిరా గురించి అలాంటి తప్పుడు థంబ్ నెయిల్స్ ఆపండి.కొంతమంది అకీరాని తిడుతున్నారు. అకిరా వస్తే హీరో కొడుకు, నెపోటిజం అని అంటున్నారు. నేను అయితే ఇదే చేయాలని ఏమి చెప్పలేదు. తనకి ఏం నచ్చితే అదే చేయమని చెప్పాను అని రేణూ స్పష్టం చేసింది.

## 'ఫూలే' సినిమాకు బ్రాహ్మణ సమాజం నుంచి అడ్డంకులు.. విడుదల వాయిదా



ప్రముఖ సామాజిక తత్వవేత్త, మహిళల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి మహాత్మా జ్యోతి రావు ఫూలే (1827-1890) అతడి భార్య సావిత్రి బాయి ఫూలే జీవిత చరిత్రల ఆధారంగా బాలీవుడ్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఫూలే అనే టైటిల్‌తో ఈ సినిమా రాబోతుండగా.. ఫూలే పాత్రలో గుజరాతీ నటుడు ప్రతీక్ గాంధీ నటిస్తున్నాడు. అతడి భార్య సావిత్రి బాయి ఫూలే పాత్రలో బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు భార్య పత్రలేఖ నటిస్తుంది.అనంత్ నారాయణ్ మహాదేవన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. జీ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రణయ్ చోక్షి, జగదీష్ పటేల్, రితేష్ కుదేచా, అనుయా చౌహాన్ కుదేచా, సునీల్ జైన్ తదితరులు ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ మూవీ విడుదల వాయిదా పడింది. ఈ మూవీకి బ్రాహ్మణ సమాజం నుంచి వ్యతిరేకత రావడంతో మూవీ విడుదలను వాయిదా వేశారు మేకర్స్. ఈ సినిమా బ్రాహ్మణ సమాజాన్ని తప్పుగా చూపిస్తుందని.. కులవాదాన్ని ప్రోత్సహిస్తుందని బ్రాహ్మణ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆనంద్ దవేతో పాటు పలు బ్రాహ్మణ సంఘాలు ఆరోపించాయి. ఇదే కాకుండా సెన్సార్ బోర్డు కూడా కుల సంబంధిత పదాలను తొలగించాలని సూచించింది. అయితే ఈ చిత్ర దర్శకుడు అనంత్ మహదేవన్ ఈ ఆరోపణలను ఖండిస్తూ, సినిమా చారిత్రక వాస్తవాల ఆధారంగా రూపొందిందని, ఎటువంటి అజెండా లేదని వెల్లడించారు. దేశంలోని మనుషులంతా సమానత్వంతో జీవించాలని ఆకాంక్షించి వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా.. దళిత, గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతి, మహిళల హక్కుల కోసం జ్యోతిబా ఫూలే చేసిన పోరాటం ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నట్లు తెలుస్తుంది.

# రెండొందల శాతం నచ్చుతుంది

"టిల్లు స్క్వేర్' తర్వాత ఎలాంటి కథలు చేయాలని చాలా ఆలోచించాను. అదే మీటర్‌లో ఉండాలి కానీ.. కథ మాత్రం కొత్తగా అనిపించాలనుకున్నా. 'జాక్' కథ వినగానే 'టిల్లు స్క్వేర్' తర్వాత ఇదే పర్‌ఫెక్ట్ సినిమా అనిపించింది' అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం 'జాక్-కొంచెం క్రాక్'. బీవీఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మాత. వైష్ణవి చైతన్య కథానాయిక. ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకురానుంది.

మంగళవారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిద్ధు జొన్నలగడ్డ..'జాక్' కోసం మంచి టీమ్‌తో పనిచేయడం ఆనందంగా ఉందని, 'టిల్లు' సిరీస్‌లో వచ్చిన చిత్రాలతో తనకు ఓ కామెడీ టైమింగ్ కుదిరిందని, దానిని 'జాక్'లో మిస్ అవకుండా చూసుకున్నానని తెలిపారు.



'సిద్ధులో ఉన్న స్పార్క్‌ని ఎప్పుడో కనిపెట్టాను. అది ఈ సినిమాలో వైల్డ్‌ఫైర్‌లా ఉంటుంది. కథానాయిక వైష్ణవి చైతన్య ప్రతీ సీన్‌లో అద్భుతంగా నటించారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను ఎంజాయ్ చేస్తారు' అని దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ పేర్కొన్నారు. సినిమా విజయంపై టీమ్ అంతా పూర్తి నమ్మకంతో ఉన్నామని నిర్మాత బీవీఎస్‌ఎన్ ప్రసాద్ చెప్పారు. 'టిల్లు' కంటే రెండింతల వినోదంతో ప్రేక్షకుల్ని సిద్ధు ఎంటర్‌టైన్ చేస్తారని నిర్మాత సూర్యదేవర నాగవంశీ చెప్పారు.

On behalf of Circulated and owned by Vutukuru Venkateswara Sarma, Door No.28/853, Kisan Nagar, Navalak Gardens Post, Dist- Nellore (AP). Printed at Sri Sindhuja Printers, Screens & Graphiscs, Door No.28/853, Kisan Nagar, Navalak Gardens Post, Dist- Nellore (AP). Editor : Vutukuru Venkateswara Sarma, Mob: 9491021199, RNI: APTEL/2012/48884, Email: editorsharpnews@gmail.com